తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

14 సెప్టెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 95

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## జీఎస్టీ గురించి అడిగతే బెదిరింపులా?

- తమిళనాడు రెస్టారెంట్ యజమాని క్షమాపణలు
- నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ ఖర్గే

న్యూఢిల్లీ,

ఆహార పదార్థాలపై జీఎస్టీ విషయంలో తమిళనాడుకు చెందిన 'శ్రీ అన్నపూర్ణ రెస్టారెంట్' యజమాని శ్రీనివాసన్ ఇటీవల ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న జీఎస్టీ గురించి ఆర్థిక -మిగతా 2 లో

## శాంతిభద్రతలపై రాజీపడే ప్రసక్తే లేదు





- ప్రభుత్వాన్ని అస్థిర పరచే కుట్రలో బీఆర్ఎస్
- శాంతిభద్రతలపై కఠినంగా ఉండాల్సిందే
- డిజిపికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్,

ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తుండడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 రోజులుగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై స్పందించారు. అధికారం కోల్పోయామనే అక్కసుతో కొందరు కొందరు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఇబ్బంది కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ జితేందర్‌ను ఆదేశించారు. -మిగతా 2 లో

## ఎట్టకేలకు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఊరట



- మద్యం కేసులో సుప్రీం బెయిల్ మంజూరు
- సీఎంగా విధుల నిర్వహణపై షరతులు విధింపు

న్యూఢిల్లీ,

ఎట్టకేలకు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ దక్కింది. సుప్రీం బెయిల్ మంజూరు చేసింది. మద్యం విధానానికి సంబంధించిన అవకతవకల వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహార్ జైలు నుంచి బయటకు రానున్నారు. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును -మిగతా 2 లో



## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల అరెస్టులు

- ప్రజాపాలనలో ప్రతిపక్షాలపై దాడులు దారుణం
- ఎమర్జెన్సీ రోజులను అమలవుతున్నాయన్న కేటీఆర్

హైదరాబాద్,

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న బీఆర్ఎస్ నేతలను అర్ధరాత్రి వరకు అక్రమ అరెస్టులు చేసి.. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా హౌస్ అరెస్టులు చేస్తారా? అంటూ ఆయన ధ్వజమెత్తారు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలు మీటింగ్ పెట్టుకోవడానికి కూడా అనుమతి లేదా? అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను అమలు చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ సమావేశం పెట్టుకుంటే ముఖ్యమంత్రికి వెన్నులో వణుకెందుకని కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలంటే సర్కారుకు -మిగతా 2 లో



## స్కూళ్లకు వరుస సెలవులు

హైదరాబాద్

తెలంగాణ విద్యార్థులకు విద్యాశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. శనివారం నుంచి స్కూళ్లకు వరుసగా సెలవులను ప్రకటించింది. కొన్ని రాష్ట్రాల్లో 4 రోజులు సెలవు ఉంటే.. మరికొన్ని రాష్ట్రాల్లో 5 రోజులు ఉన్నాయి. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రం విద్యార్థులకు వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. సెప్టెంబర్ నెల 14వ తేదీ రెండో శనివారం కావడం వల్ల స్కూళ్లకు సెలవు. ఇక 15వ తేదీ ఆదివారం -మిగతా 2 లో

## 25 వేల మంది పోలీసులతో నిమజ్జనం ఏర్పాట్లు




- ముగింపు దశకు చేరుకున్న గణేష్ ఉత్సవాలు
- 17న నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు
- 1.30 గంటలకల్లా ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనం
- అధికారులతో సమీక్షించిన సిపి సివి ఆనంద్

హైదరాబాద్,

నగరంలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా 25వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఇప్పటికే అన్నిశాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఖైరతాబాద్ -మిగతా 2 లో



## తెలంగాణలో శాంతిభద్రతలు కరువు

- ఉద్యమంలోనూ ఇంతటి నిర్బంధం ఎదుర్కోలే
- మీడియాతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,

పదేళ్లపాటు శాంతి భద్రతల సమస్య రాకుండా బీఆర్ఎస్ పాలన సాగిందని.. కానీ ఇప్పుడా పరిస్థితి లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుఅన్నారు. తెలంగ్గాణ ఉద్యమ సమయంలో కూడా ఇంతటి నిర్బంధం ఎదుర్కోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని నివాసంలో -మిగతా 2 లో

## పవన్ సినిమా ఆర్టిస్ట్..బాబు డ్రామా





- స్మరణను ఆపండి
- ఫ్లడ్ మేనేజ్‌మెంటులో బాబే విఫలం
- వర్షాలు,వరదలతో రైతులకు తీరని నష్టం
- బాధితులను మోసం చేసే కుట్రలో బాబు
- ఇది మ్యాన్ మేడ్ విలయం అన్న జగన్

కాకినాడ,

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏపీలో భారీ వర్షాలు, వరదలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని వైసీపీ అధినేత , మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో వరదలకు నష్టపోయిన గ్రామాలను జగన్ శుక్రవారం సందర్శించి, బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. బాధితులను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు . అబద్దాలు చెప్పడంలో చంద్రబాబు గ్లోబల్‌కు తమ్ముడు అవుతారని -మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# శాంతిభద్రతలపై రాజీపడే ప్రసక్తే లేదు

(మొదటి తరువాయి)

రాజకీయ కుట్రలు సహించేది లేదని.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే పనిలో బీఆర్ఎస్ ఉందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ట్రై కమిషనరేట్లలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని.. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించొద్దని డీజీపీ పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలతో ఆయన సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, తెలంగాణలో పరిస్థితిని చెడగొట్టేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని.. రాష్ట్ర ప్రతిష్టను ఎట్టిపరిస్థితుల్లోనూ కాపాడాలని అన్నారు. కాగా, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తలెత్తిన వివాదం క్రమంలో గురువారం నుంచి నగరంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. గురువారం పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై గాంధీ అనుచరులు దాడికి పాల్పడగా.. బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చిన క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు సహా ఇతర నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ కోకాపేటలోని హరీష్ నివాసం వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రజలను సైతం ఎవరినీ కలవనీయడం లేదు. హరీష్ రావును కలిసేందుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను సైతం అడ్డుకున్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం మొదలైనప్పటి నుంచి పడగొడతామని బీఆర్ఎస్, బీజేపీలు పదేపదే చెప్పాయి. అయితే, కేసీఆర్ లక్కీ నెంబర్ మా దగ్గర ఉన్నందున ప్రభుత్వానికేమీ ఢోకా లేదు. ఉప ఎన్నికలొస్తాయని బీఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడేందుకు యత్నిస్తోంది. కేసీఆర్ కోసం కొత్త రాజ్యాంగమేమీ ఉండదు. ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి మాట్లాడకుండా తొలిరోజు నుంచే ప్రభుత్వం కూలిపోతుందని మాట్లాడుతున్నారు. మేం నిబంధనల ప్రకారమే నడుచుకున్నాం.' అని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా రకరకాల కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో సీరియస్‌గా వ్యవహరించాలని డీజీపీకి సూచించారు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు పోలీసులు షాక్ ఇచ్చారు. పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అడిషనల్ ఎస్పీ రవి చందన్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎట్టకేలకు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఊరట

(మొదటి తరువాయి)

సవాల్ చేయడంతో పాటు.. బెయిల్ కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఇటీవల విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది. రూ. 10లక్షల పూచీకత్తు, ఇద్దరు షూరిటీలతో ఈ బెయిల్ మంజూరుచేసింది. కేసు గురించి బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశించింది. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లొద్దని, అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయొద్దని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ అరెస్టుపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. సుదీర్ఘంగా నిర్బంధించడం అంటే.. వ్యక్తి హక్కులను హరించినట్లే. ఈ కేసులో అరెస్టు సరైందే అయినప్పటికీ.. చేసిన సమయం మాత్రం సరిగా లేదు. ఈడీ కేసులో బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ అరెస్టు చేయడం సమంజసం కాదని కోర్టు వ్యాఖ్యానించింది. ప్రతీ వ్యక్తికి 'బెయిల్ అనేది నిబంధన.. జైలు మినహాయింపు'గా ఉండాలి అని



మరోసారి వెల్లడించింది. సీబీఐ పంజరంలో చిలుక కాదని నిరూపించుకోవాలని వ్యాఖ్యానించింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేయగా.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్ 2న తిరిగి లొంగిపోయారు. కాగా.. ఈ కేసులో జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ సీఎంకు సాధారణ బెయిల్ మంజూరు చేసింది. కానీ, దీనిపై ఈడీ అభ్యంతరం వ్యక్తంచేయడంతో మరుసటి రోజే ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈడీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు నుంచి బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ ఆయనను అరెస్టు చేసింది. దీంతో ఈడీ కేసులో ఊరట లభించినప్పటికీ.. ఆయన సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉండాల్సి వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విడుదలయ్యారు.

# 25 వేల మంది పోలీసులతో నిమజ్జనం ఏర్పాట్లు

(మొదటి తరువాయి)

మహాగణపతిని మధ్యాహ్నం 1.30 గంటల్లోపు నిమజ్జనం చేసేలా నిర్వాహకులతో చర్చించామని.. దానికి వాళ్లు అంగీకరించారని తెలిపారు. నగర వ్యాప్తంగా అన్ని రకాల విగ్రహాలు కలిపి సుమారు లక్ష వరకు ఉండొచ్చన్నారు. 17న వేల సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనం కానున్నాయన్నారు. తిలకించేందుకు పెద్ద ఎత్తున నగరవాసులు హుస్సేన్‌సాగర్ పరిసరాలకు వస్తారని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని సీపీ వివరించారు. ఇకపోతే గణేష్ ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఇప్పటికే అనేక వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. ఈనెల 17న ఖైరతాబాద్ మహాగణపతితో పాటు పెద్ద సంఖ్యలో వినాయాక విగ్రహాలు నిమజ్జనాలు జరుగనున్నాయి. ఇందుకోసం పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ... గణేష్ నిమజ్జనానికి 25 వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో గణేష్ నిమజ్జనం జరుగుతుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం మధ్యాహ్నం 1:30 గంటలలోపు పూర్తి అవుతుందని తెలిపారు. ఈ ఏడాది అదనంగా 10 శాతం వినాయక విగ్రహాలు ఏర్పాటు అయ్యాయన్నారు. అన్నిరకాల విగ్రహాలు కలిపి దాదాపు లక్ష వరకు ఉండొచ్చన్నారు. నాలుగు రోజులుగా హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జనాలు జరుగుతున్నాయన్నారు. ఈ నెల 17న వేల సంఖ్యలో వినాయక విగ్రహాల నిమజ్జనం అవుతాయని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. గణేష్ నిమజ్జన శోభాయాత్రల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీసులు శుక్రవారం కీలక నిబంధనలు ప్రకటించారు. నిమజ్జనం రోజున పాటించాల్సిన ముందస్తు నియమాలను వెల్లడించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహాలను తీసుకెళ్లడానికి అవసరమైన వాహనాన్ని ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున సౌత్ జోన్ పరిధుల నుంచి విగ్రహాలను తీసుకెళ్లేవారు ముందుగానే బయలుదేరాలని, వాహనానికి ఏసీపీ కేటాయించిన నంబర్‌ను ప్రదర్శించాలని తెలిపారు. ఇకపోతే ఒక గణేష్ విగ్రహానికి ఒక వాహనం మాత్రమే అనుమతి ఉంటుంది. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంపై లౌడ్ స్పీకర్‌ను అమర్చకూడదు. నిమజ్జనం రోజు వాహనాలపై డీజేతో కూడిన మ్యూజికల్ సిస్టమ్‌కు అనుమతి లేదు. రంగులు చల్లుకునేందుకు కాన్ఫెట్టి తుపాకులను ఉపయోగించకూడదు. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంలో మద్యం లేదా మరేదైనా మత్తుమందులు సేవించిన వ్యక్తులకు అనుమతి ఉండదు.

# పవన్ సినిమా ఆర్టిస్ట్..బాబు డ్రామా ఆర్టిస్ట్

(మొదటి తరువాయి)

విమర్శించారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన పవన్‌కల్యాణ్‌కు పాలన గురించి ఏమీ తెలియదని ఆయన సినిమా ఆర్టిస్ట్ అయితే చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అని ఎద్దేవా చేశారు. ఏలేరు రిజర్వాయర్ కింద వరదలొస్తాయని తెలిసినా ప్రజలను అప్రమత్తం చేయలేదని పేర్కొన్నారు. రిజర్వాయర్ మేనేజ్‌మెంట్‌ను పట్టించుకోలేదని, ఇది ప్రకృతి సృష్టించిన విలయం కాదని , మ్యాన్‌మేడ్ ఫ్లడ్ అని అన్నారు. ప్రభుత్వం బాధ్యత లేకుండా ప్రవర్తిస్తుందని, ప్రజల పట్ల మానవత్వం చూపడం లేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు రైతులకు రైతుబీమా, రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీలు అందించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏది జరిగినా జగన్ కారణమంటూ జగన్ నామాన్ని జపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. బాధితులను ఆదుకోవడంతో ప్రభుత్వం కేవలం ఫొటోలకే పరిమితమైందని ఆరోపించారు. చంద్రబాబు మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. అబద్ధపు ప్రచారాల్లో చంద్రబాబు గోబెల్స్‌కి తమ్ముడి వరుస. అబద్ధాలను మ్యానుఫ్యాక్చర్ చేయడంలో దిట్ట. వాటిని అమ్ముకోగలిగే కెపాసిటీ ఈ భూమ్మీద కేవలం ఒక్క చంద్రబాబుకే ఉందని జగన్‌మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఏలేరు వరద ముంపు బాధిత గ్రామాల్లో పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఫ్లడ్ మేనేజ్‌మెంట్‌లో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ప్రజలను ఇబ్బంది చేయడమే కాకుండా చంద్రబాబు ఇప్పుడు జగన్‌పై విమర్శలు చేస్తున్నారు. అధికారంలో వచ్చి ఇన్నిరోజులు గడిచినా.. తాను చేయాల్సిన పనులేవీ చేయలేదు. దానంతటికి కారణం జగనే అంటారు. ఎక్కడ ఏం జరిగినా.. జగన్ పేరే చెప్తారు.. ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యం చేశారు. సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థనలనూ నాశనం చేశారు. రైతులకు పెట్టుబడి సాయం చేయడం లేదు.

# జీఎస్టీ గురించి అడిగతే బెదిరింపులా?

(మొదటి తరువాయి)

మంత్రి నిర్మలా సీతారామన్‌ను ప్రశ్నించారు. రెస్టారెంట్లు ఎదుర్కొంటున్న సవాళ్లను తెలియజేశారు. అనంతరం ఓ ప్రైవేటు కార్యక్రమంలో ఆయన ఆర్థిక మంత్రిని కలిసి క్షమాపణలు చెప్పిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. సదరు వ్యక్తిపై కేంద్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడిందని, ఇందుకు గాను సీతారామన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. అన్నపూర్ణ రెస్టారెంట్ చైన్ యజమాని వ్యవహారంలో నిర్మలా సీతారామన్ తీరు అవమానకరమైనది. పేద మధ్యతరగతి వర్గాల పట్ల జీఎస్టీ పన్ను భూతంలా మారింది. మోదీ ప్రభుత్వ చర్యలతో చిన్న వ్యాపారాల యజమానులు ఆర్థిక దాడులకు గురవుతున్నారు. అధికార అహంకారంతో వారీ విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. వస్తువులపై సరళమైన, ఏకరీతి, హేతుబద్ధమైన జీఎస్టీ అవసరమని కాంగ్రెస్ ముందు నుంచి చెబుతోందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ విషయంపై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తన బిలియనీర్ స్నేహితులు నిబంధనలను వక్రీకరించడానికి, చట్టాలను మార్చడానికి, జాతీయ ఆస్తులను సొంతం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు ప్రధాని వారికి రెడ్ కార్పెట్ పరుస్తారు. చిన్న వ్యాపారులు మాత్రం నోట్ల రద్దులు, పన్ను దోపిడులు, జీఎస్టీలను ఎదుర్కొంటున్నారు. చివరికి అవమానాలు కూడా వారికే అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాథే మాట్లాడుతూ భాజపా తన సభ్యత డ్రైవ్‌లో భాగంగా ఓ సమావేశాన్ని నిర్వహించింది. అన్ని వర్గాల వారిని ఆహ్వానించి మరీ అవమానపరిచారు. భాజపా తమిళనాడు అధికారిక హ్యాండిల్ రెండు వీడియోలను రహస్యంగా రికార్డ్ చేసి షేర్ చేశారు. ఇది వారిని అవమానించినట్లే ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వాధి కారులకు చెప్పుకోకపోతే వారికి కావలసిన విధానపరమైన రూపకల్పనలు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. ఈ వీడియోపై తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో తమిళనాడు భాజపా చీఫ్ కె అన్నామలై బహిరంగ క్షమాపణలు చెప్పారు.

# రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల అరెస్టులు

(మొదటి తరువాయి)

ఎందుకింత భయమో చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల్ని గృహనిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేటీఆర్ చెప్పారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన అరికెపూడి గాంధీ అనుచరులైన కాంగ్రెస్ గూండాలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని వదిలేసి బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వం దిగజారుడు విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. బీఆర్ఎస్ నేతలపై ప్రభుత్వం జులుం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రశ్నిస్తే చాలు ప్రజాప్రతినిధులపై కూడా దాడులకు తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులకు దిగే సంస్కృతిని తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలంగాణ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేలా ప్రవర్తిస్తామంటే బీఆర్ఎస్ సహించదని స్పష్టం చేశారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని.. సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా బుద్ధి చెబుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసిన తమ పార్టీ నేతల్ని బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.౦

# తెలంగాణలో శాంతిభద్రతలు కరువు

(మొదటి తరువాయి)

శుక్రవారం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్తోందని.. శాంతిభద్రతలు క్షీణిస్తుండటంపై పెట్టుబడిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణమని విమర్శలు గుప్పించారు. 'శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి భాగ్యనగరం బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు చేయించింది ఎవరు ..? రేవంత్ రెడ్డి, డీజీపీలు కాదా ..? నిన్నటి దాడులు ఎందుకు ఆపలేదు. అది గాంధీ చేసిన దాడి కాదు రేవంత్ రెడ్డి చేసిన దాడి. మమ్మల్ని ఇవాళ హౌజ్ అరెస్ట్ చేశారు. నిన్న గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా. ఖమ్మంలో మా మీద దాడి చేస్తే పది రోజులైనా గుండాల మీద కేసులు పెట్టలేదు. నిన్న జరిగిన దాడికి కర్త,కర్మ, క్రియ అంతా రేవంత్ రెడ్డే. ఆయన డైరెక్షన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది. ఎమ్జంగ÷స్నీ కన్నా దారుణంగా రాష్ట్ర పరిస్థితులు తయారయ్యాయి. కోమటి రెడ్డి వెంకటరెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కొట్టాలని చెప్పడం దారుణం. ఫిరాయింపులపై ఢిల్లీలో ఒక మాట గల్లీలో ఒక మాట మాట్లాడుతున్నాడు. ఎన్నిక లేకున్నా పీఏసీ చైర్మన్ ను నియమించి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం దుర్మార్గం. డీజీపీ పదవి చాలా ఉన్నతమైంది. ఆదర్శంగా ఉండాల్సిన డీజీపీ.. రాజకీయ కుట్రలో భాగమై ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడాలను కుంటున్నారు.

# స్కూళ్లకు వరుస సెలవులు

(మొదటి తరువాయి)

కావడం వల్ల వరుసగా 2 రోజులు సెలవులు. అలాగే.. 16న మిలాద్ ఉన్ నబీ కాబట్టి.. ఆ రోజు సెలవు ఉంటుందనీ, 17న వినాయక నిమజ్జనోత్సవం కారణంగా ఆ రోజు కూడా సెలవు ఉండటం వల్ల వరుసగా 4 రోజులు సెలవులు వస్తాయని విద్యార్థులు భావించారు. అయితే.. తెలంగాణ ప్రభుత్వం ఒక సెలవును రద్దు చేసింది. ఈనెల 14, 15 వ తేదీల్లో సెలవులు అలాగే ఉన్నాయి. కానీ, 16న మిలాద్ ఉన్ నబీ పండుగ తేదీ మారింది. ఈ పండుగను 16న కాకుండా 17న జరుపుకోనున్నారు. దాంతో ప్రభుత్వం కూడా 16వ తేదీన సెలవును రద్దు చేసి.. 17వ తేదీన ఇస్తున్నట్లు ప్రకటించింది. విషయం ఏంటంటే నెలవంక 16న కనిపించినట్లయితే అదే రోజు సెలవు ఉండనుంది. దీంతో వరుసగా 4 రోజులు సెలవులు ఉండనున్నాయి.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# దేశం గొప్ప సెక్యులర్ రాజకీయ వేత్తను కోల్పోయింది

**-మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య, ప్రజాసంఘాల రాష్ట్ర నాయకులు అమరవాది సారంగపాణి...**



**తరంగాలు ప్రతినిధి: వర్ధన్నపేట:**
కామ్రేడ్ సీతారాం ఏచూరీ మరణం భారత దేశ రాజకీయాలకు,కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య,ప్రజాసంఘాల రాష్ట్ర నాయకులు అమరవాది సారంగపాణి అన్నారు.శుక్రవారం ఐనవోలు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీతారాం ఏచూరీ చిత్ర పటానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య, ప్రజాసంఘాల రాష్ట్ర నాయకులు అమరవాది సారంగపాణి పూలమాల వేసి రెండు నిమిషాల పాటు మౌనం వహించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు దిగ్గజం సైదాంతిక వేత్త కామ్రేడ్ సీతారాం ఏచూరీ మరణ వార్తా విని పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి కి లోనైయ్యాయని అన్నారు.కమ్యూనిస్ట్ ఉద్యమంలో నాటి నుండి నేటి వరకు అనేక స్థాయిలలో పని చేసి జాతీయ ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్నారు. రాజ్య సభ లో 12 సంవత్సరాల పాటు ఉండి ఉత్తమ పార్లమెంటేరియన్ గా దేశానికి సేవలందించిన గొప్ప నాయకుడు ఏచూరీఅని లింగయ్య కొనియాడారు.పార్టీ ఉద్యమానికి ఎనలేని సేవలు చేసారని,ఈ మధ్య కాలంలో హనుమకొండ,వరంగల్ జిల్లాలలో భూ పోరాట ఉద్యమాలకు తన తోడ్పాటును అందించాలని గుర్తు చేశారు.అమరవాది సారంగపాణి మాట్లాడుతూ కమ్యూనిస్టు దిగ్గజం దేశంతో పాటు ప్రపంచ దేశాలపైన మంచి అవగాహన కలిగిఉన్న నాయకుడు ఏచూరి అని అన్నారు. అలాంటి నాయకుడి మరణం కమ్యూనిస్టు పార్టీలకే కాకుండా దేశ ప్రజలకు తీవ్ర లోటు ఏర్పడిందని ఆయన అన్నారు. ఏచూరి ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్త పార్టీ విస్తరణకు కృషి చేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొంకాల నారాయణరెడ్డి,పార్టీ నాయకులు మడిగే నాగరాజు, గుండెకారి బాబురావు. రామకుమార్, కొంకాల కవిత, బొమ్మ కంటి యాకయ్య. గుండెకారి మహేందర్,వర్కాల్ గోపాల్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఆటలే ఆనందం,ఆరోగ్యం

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి...**




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
ఆటలు ఆరోగ్యానికే కాదు పిల్లలకు వినోదం అందించడం లోనూ, బుద్ధి వికాసం కలిగించడం లోనూ, చురుకుదనం పెంచడంలో కూడా తోడ్పడుతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అన్నారు. శుక్రవారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్ట్ ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి డివిజన్ 32 ఎస్ఆర్ఆర్ తోట2 అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆటలు నిర్వహించారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ పిల్లలకు ఆటల వల్ల శారీరకంగా మానసికంగా అభివృద్ధితోపాటు పిల్లలకు ఆనందాన్ని ఆరోగ్యాన్ని ఇస్తాయని అన్నారు.న్యూ సర్క్యులర్ ప్రకారం ఫ్రీ స్కూల్ కార్యక్రమాలు,టైం టేబుల్ సే లబస్ ప్రకారం అంగన్వాడీ టీచర్లు బాధ్యతాయుతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సునీత,ఆయా శిరీష, అంగన్వాడీ పర్యవేక్షణ కమిటీ సభ్యులు తల్లులు శిరీ ష,కృష్ణ సుధా,మౌనిక,సంధ్యారాణి, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అనర్హులుగా ప్రకటించాలి

**-స్పీకర్ కి వినతిపత్రం అందచేసిన బండ్రు శోభరాణి భాస్కర్**





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో అసెంబ్లీ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ ని కలిసి పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రమాణం చేసినటువంటి ఒక ఎమ్మెల్యే మహిళ పట్ల అసభ్యకరంగా మాట్లాడినందుకు అనర్హత వేటు వెయ్యాలని కోరిన తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ బండ్రు శోభారాణి తదితర మహిళలు.

## రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లనున్న కూనూరు పాఠశాల విద్యార్థులు



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :**
హైదరాబాదులోని కూకట్ పల్లిలో ఈనెల 14,15 వ తేదీలలో నిర్వహించనున్న 16 సంవత్సరముల లోపు బాల బాలికల బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి స్థాయి (సబ్ జూనియర్) క్రీడా పోటీలకు జనగామ జిల్లా కూనూరు పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు పూజ శ్రీ, రిషిత, అక్షయ,అభినయ రెడ్డి ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన క్రీడా విద్యార్థులను వ్యాయామ విద్య ఉపాధ్యాయుడిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి పర్వాజ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఏచూరి సితారాంకి నివాళులు అర్పించిన సిపియం పార్టీ నాయకులు



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ కాశీబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ అన్నారు.శుక్రవారం కాశీబుగ్గ జంక్షన్ లో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిబద్ధత కలిగిన నాయకున్ని ఉద్యమ నేతను కొల్పోవడం బాధాకరమన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి చట్టసభలలో నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు వలపుదాసు దుర్గయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ సిఐటియు జిల్లా నాయకులు దామెర రమేష్, సిపిఎం కాశీబుగ్గ నాయకులు అడ్డూరి బ్రహ్మం, ఆర్నెల్ల ప్రభాకర్,సిలువేరు పరంజ్యోతి,తోట నరసింహంగరావు,అంబాల ప్రశాంత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సీతారాం ఏచురి కి ఘన నివాళి



**తరంగాలు/పర్వతగిరి:**
పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసిన సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పిస్తూ మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాదాసి యాకూబ్, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, మాట్లాడుతూ 1974లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐలో సభ్యుడిగా చేరి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం సభ్యునిగా పనిచేస్తూ అత్యవసర పరిస్థితుల్లో కొంతకాలం అజ్ఞాతంలోకి పోవడం జరిగింది. దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తర్వాత ఢిల్లీలో జేఎన్యు విద్యార్థి నాయకునిగా సీతారామ్ ఏచూరి మూడుసార్లు ఎన్నికయ్యారు ఆ తర్వాత అంచలంచెలుగా ఎదిగి సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుండి రాజ్యసభ కు ఎన్నిక కావడం జరిగింది. పార్లమెంట్ దృష్టి కి ఎన్నో ప్రజా సమస్యలు తీసుకురావడంతో పాటు వాటిపై ప్రశ్నలు వేయడంలో మంచి గుర్తింపు రాజ్యసభలో ఏచూరి కి ఉన్నది. కామ్రేడ్ సీతారామ్ ఏచూరి నిమోనియాతో దాదాపు 22 రోజులు ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం 4 గంటలకు మరణించడం జరిగింది. ఆయన అకాల మరణం సిపిఎం పార్టీకి తీరా లోటు అని తెలిపారు.పార్టీ కార్యకర్తలు కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాకూబ్,ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జిల్లా ధర్మయ్య,అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్, సిపిఎం పార్టీ మండల నాయకులు జిల్లా రమేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు బొంపల్లి రుక్మిణి,యుటిఎఫ్ జిల్లా నాయకులు బైరి తిరుపతి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బానోతు మోహన్,బానోత్ కాసున,హర్షం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టం





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి మరణం దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని ఆత్మకూరు(ఎం)మండల సిపిఎం పార్టీ కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. మండల కేంద్రంలోని కూరెళ్ళ,పల్లెర్ల గ్రామాలలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం సిపిఎం ఉద్యమానికే కాకుండా దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని అన్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. గత 40 సంవత్సరాల నుండి దేశ రాజకీయాల్లో విద్యార్థి ఉద్యమాల నుండి మొదలుకొని యువజన,కార్మిక ప్రజా పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని దేశం ఒక సామాజిక వేత్తను కోల్పోయిందని అన్నారు. రాజ్యసభ సభ్యులుగా దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడి కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకున్ని కోల్పోవడం ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటని ఆయన ఆశయ మార్గంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అప్పుడే ఆయన ఆశయాలను సాధించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధన్ నేత,చెరుకు మల్లేశం గౌడ్ ,తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కూరెళ్ళ గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, పల్లెర్ల గ్రామ శాఖ కార్యదర్శి గుండబోయిన స్వామి, వి గోపాల్ రెడ్డి, భాష బోయిన రాములు, బండ బీరయ్య,భాష బోయిన ఉప్పలయ్య, ఉప్పల నరసింహ, మరి పెల్లి మల్లయ్య, భాష బోయిన సత్యనారాయణ, విద్యాసాగర్ రెడ్డి, మొరిగాని శీను, కూరెళ్ళ రమేష్, కందుల సంతోష్, నాయిని రామ్ రెడ్డి, నాయిని యాదిరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, మర్రి పెల్లి రాములు,స్వామి, సామ నర్సిరెడ్డి, తుర్కపల్లి మల్లేశం, అంజయ్య, ఎలిమినేటి మాస్, అండాలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జఫర్గడ్ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుకుందాం





**-రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో కలిసి రావాలి**
**-దశల వారీగా ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేసుకుందాం**
**-జఫర్గడ్ మండలాన్ని వరంగల్ జిల్లాలో కలపాలనే డిమాండ్ ఉంది**
**-వరంగల్ జిల్లాను 6ముక్కలు చేసి జిల్లాకు ఉన్న పరువును, ప్రతిష్టను నాశనం చేశారు**
**-తప్పకుండా జిల్లాల పునర్ వ్యవస్తీకరణ జరుగుతుంది**
**-స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**తరంగాలు ప్రతినిధి /జఫర్గడ్:**
జఫర్గడ్ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకొని నియోజకవర్గంలో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుకుందామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జఫర్గడ్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. మండల కేంద్రంలోని వాడవాడకు,గల్లీగల్లికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికలలో నిండు మనసుతో ఆశీర్వదించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎవరెన్ని అసత్యాలు, దుష్ప్రచారాలు చేసినా వారందరికీ బుద్ధి చెప్పే విధంగా తీర్పు ఇచ్చిన అందరకి శీరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. మన గ్రామాన్ని, మండలాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే మీ అందరి



సహకారం చాలా అవసరమని అన్నారు. నా దృష్టికి వచ్చిన సమస్యలను అన్నింటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. మెదటి సారి ఎమ్మెల్యే గా గెలిచినప్పుడు జఫర్గడ్ గ్రామానికి బీటి రోడ్డు వేయించానని తెలిపారు. జఫర్గడ్ మండలాన్ని విద్యా కేంద్రంగా మార్చినట్లు వివరించారు. త్వరలోనే జఫర్గడ్ మండలంలో బ్యాంక్ అఫ్ బరోడా బ్రాంచ్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. గొప్ప చరిత్ర కలిగిన వేల్పుగొండ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామని,గుట్ట పైకి సిసి రోడ్డు, మెట్లు, లైటింగ్, కోనేరు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకుందామని అన్నారు. అలాగే మండల కేంద్రంలోని రామాలయం, శివాలయం, హనుమాన్ గుళ్లను ఆలయ కమిటీలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చేసుందామని తెలిపారు. మండలంలోని పెద్ద చెరువును రిజర్వాయర్ చేయాలి, కట్ట మారమ్మత్తు చేయాలని దానికోసం ఇప్పటికే 6కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వివరించారు. మండల కేంద్రంలోని హన్మకొండ దర్వాజ నుండి ఓబులాపూర్ క్రాస్ వరకు నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని వెల్లడించారు. మండల కేంద్రంలో ఇంటర్నల్ సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి 1కోటి రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలో తహసీల్దార్ కార్యాలయం, బస్టాండ్ నిర్మాణం చేసుకోవాల్సి ఉందని అన్నారు. నీటి పారుదల శాఖ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీరు అందించాలని, నష్కల్ నుండి పాలకుర్తి కి వెళ్లే కాల్వల ద్వారా ప్రతీ ఎకరాకు గోదావరి జలాలు అందిస్తానని అన్నారు. గ్రామంలో పర్యటించే క్రమంలో దాదాపు 30వరకు సమస్యలు నా దృష్టికి వచ్చాయని అన్నారు. అన్ని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని, ఏడాదిన్నర కాలంలో జఫర్గడ్ మండలంలో మీరు గుర్తించే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. జఫర్గడ్ మండలాన్ని వరంగల్ జిల్లాలో కలపాలనే డిమాండ్ ఉందని అన్నారు. జిల్లాల విభజన శాస్త్రియంగా జరగలేదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ విభజన ప్రక్రియ చేపడితే జఫర్గడ్ మండలాన్ని వరంగల్ జిల్లాలో కలిపే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం వరంగల్ జిల్లాను 6ముక్కలు చేసి కాకతీయ సామ్రాజ్య పరువును, ప్రతిష్టను నాశనం చేశారని మండిపడ్డారు. ఈ విషయంలో అప్పటి ముఖ్యమంత్రితో తీవ్రంగా విబేదించానని అందుకే మంత్రి పదవి పోగొట్టుకున్నాని అన్నారు. జిల్లాల విభజన విషయంలో తప్పుడు నిర్ణయం జరిగిందని దానిని సరి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నాది ఏ జిల్లానో చెప్పుకోలేని అయోమయ పరిస్థితిలో ఉన్నానని, ఖచ్చితంగా జిల్లాల పునర్ వ్యవస్తీకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మీ అందరి సహకారం లేకుండా నేను ఏమి చేయలేనని, అభివృద్ధి విషయంలో మీ అందరి ప్రోత్సాహం చాలా అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మండలానికి బదిలీ పై వచ్చిన ఎస్సై రజినికర్ రెడ్డిని సన్మానించిన పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు ఏంఎ ఏజాజ్




**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి బదిలీపై వచ్చిన ఎస్సై రజినికర్ రెడ్డిని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏంఎ ఏజాజ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలా కోపరేటివ్ డైరెక్టర్ కె సాగర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఎస్ విజయ్ కుమార్ , ఎండీ జైనొద్దీన్, చింతలఫణి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం

**-మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వీధి వ్యాపారులకు (వీధి విక్రేతలు) ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భారత దేశ వీధి వ్యాపారుల జాతీయ సంఘం, భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల అధికారం మరియు నెస్లే ఇండియా సహకారంతో ఏర్పాటు చేయబడింది. ఈ శిక్షణలో భాగంగా దాదాపు 165 మంది వీధి వ్యాపారులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ, "వీధి వ్యాపారులు రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా, అందజేసిన టూల్ కిట్‌ను వినియోగిస్తూ పరిశుభ్రతను పాటించి, సీజనల్ వ్యాధుల నుంచి దూరంగా ఉండాలని" సూచించారు. ఈ కార్యక్రమంలో వై కరుణాకర్, ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా, నల్గొండ, మిర్యాలగూడ టీఎంసీ బక్కయ్య, నెస్లే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రంగా శాలివాన్, నెస్లే హైదరాబాద్ అధ్యక్షుడు దుద్యాల వేణు, సిఓజి వెంకటేశ్వర్లు, కే సతీష్, ప్రసన్న మరియు నల్గొండ జిల్లాకు చెందిన స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వీధి వ్యాపారులకు పరిశుభ్రత, ఆహార భద్రతపై అవగాహన పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని నిర్వాహకులు తెలిపారు.

# సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ





**-సెప్టెంబర్ 17 ప్రజా పాలనా దినోత్సవం అర్థరహితం**
**-సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే**
**-సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా వరంగల్ పోచమ్మ మైదానంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధులు చెన్నబోయిన అప్పన్న - కమలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి బుస్సా రవీందర్ అద్యక్షతన నిర్వహించిన సాయుధ పోరాట వారోత్సవాల సభకు తక్కళపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్రే లేదని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు కపట నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేమదుకేనని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, కాని ఆ రోజు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామనడం అర్ధ రహితమన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని కోరారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ నైజాం పై పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరిస్తున్నదని అన్నారు. నాటి పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏ మాత్రం లేదని, సాయుధ పోరాటానికి వారసులు ఒక్క కమ్యూనిస్టులేనని అన్నారు. భూస్వాములకు, దోపిడీ దారులకు నైజాం సర్కారు అండగా ఉండడం వల్లనే నైజాం సర్కారు పై సాయుధ పోరాటానికి సిపిఐ పిలుపునిచ్చిందన్నారు. ఆ పోరాటంలో తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని, వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నాటి పోరాటంలో దొడ్డి కొమరయ్య మొదలుకొని నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని, నేడు తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. బీజేపీ కు తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా, పనాస ప్రసాద్, నాయకులు గన్నారపు రమేష్, గుండె బద్రి, తాళ్లపల్లి రహేలా,జన్ను రవి, గోవర్ధనా చారి,దామెర క్రిష్ణ, పరికిరాల రమేష్, మహ్మద్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కి నివాళులు



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ:-**
ఈరోజు పాపయ్యపేట గ్రామంలో ' కామ్రేడ్ అబ్బదాసి అశోక్. అధ్యక్షతన కమ్యూనిస్టు పార్టీ సమావేశం. సందర్భంగా మాట్లాడుతూ ' భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ. దశబ్దాల పాటు దేశ రాజకీయంలో చక్రం తిప్పారు. ఎమర్జెన్సీ విధించి దేశంలో ' ప్రముఖ రాజకీయ నాయకులను అందరినీ తీసుకువెళ్లి జైలలో నిబ్బందించారు. అయితే అలాంటి ఇందిరమ్మ ముందునిలబడి.. ఆమె రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన వ్యక్తి సీతారాం ఏచూరి. ఆయన మరణం వేల. గతంలో ఈ సంఘటనకు సంబంధించిన ఓ ఫోటో ప్రస్తుతం ఇంటర్నెట్లో ' తెగే వైరల్ అవుతుంది. దీంతోఆ సంఘటనకు సంబంధించిన విషయాలని నీటిజన్లు సెర్చ్ చేసి తెలుసుకుంటున్నారు' ఇతకి ఆ సంఘటనఎప్పుడు జరిగింది. ఇందిరాగాంధీ రాజీనామా చేయాలని సీతారాం ఏచూరి ఎందుకు డిమాండ్ చేశారు' అనే విషయాలు తెలుస్తుంది.. ఇందిరమ్మ రాజీనామా చేయాలని ఆమె ముందే డిమాండ్ చేసిన సీతారా ఏచూరి.. ఫోటో వైరల్' 1977లో తెల్లవారుజామున ఢిల్లీ రోడ్డుపైకి వచ్చిన జె ఎన్ యు విద్యార్థులు వారి ర్యాలీ తీశారు. యువకుడిగా ఉన్న సీతారాం ఏచూరి నాయకత్వంలో స్టూడెంట్ బృందం నేరుగా గాంధీ ఇంటి ముందుకు చేరుకుంది. దీంతో ఇంట్లో నుండి బయటికి వచ్చిన ఇందిరా గాంధీ.. విద్యార్థి నేతలతో మాట్లాడి వారి డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే తమ డిమాండ్లను సీతారాం ఏచూరి.. చదివి వినిపించారు. జోహార్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఛాన్స్ లర్ గా ఉన్న ఇందిరాగాంధీ. తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశ రాజకీయంలో ఐరన్ లేడీగా పేరు తెచ్చుకున్న ఇందిరా గాంధీ పక్కనే నిలబడి ఆమె రాజీనామా కే డిమాండ్ చేసిన వ్యక్తి సీతారాం ఏచూరి ఇక దేశంలో ఎమర్జెన్సీ తర్వాత జేఎన్యూ స్టూడెంట్ సంగం నాయకుడిగా సీతారాం ఏం చూరి బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలోనే జేఎన్యూ లో తనదైన ముద్ర వేసిన ఆయన వామపక్షాలన్నీ వ్యాప్తిచేయడంలో కీలక పాత్ర పోషించారు. అని మాట్లాడారు పాపాయిపేట గ్రామ కమ్యూనిస్టు పార్టీ ' బిల్లా భూపాల్ రెడ్డి . ఒక్క శ్యాం కుమార్. జన్ను శ్రీను. బోద ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు

# స.హ.చట్టాన్ని ప్రజలు శక్తివంతమైన సాధనంగా ఉపయోగించాలి..

**-సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం తో పాటు అవగాహన సదస్సు పోస్టర్లను ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్,మేజిస్ట్రేట్ కె. శశాంక,ఐ.ఎ.ఎస్.**



**తరంగాలు ప్రతినిధి/ రంగారెడ్డి:** ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని శక్తివంతమైన సాధనంగా ఉపయోగించాలని అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం సక్రమంగా అమలవుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ కె.శశాంక అన్నారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అక్టోబర్ నెలలో జరిగే సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవ మరియు అవగాహన సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శశాంక మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రతి పౌరునికి భారత్ వంటి అనేక ప్రజాస్వామ్య దేశాలలో సమాచార హక్కు ప్రాథమిక హక్కులలో భాగంగా అత్యంత విలువైన మానవ హక్కుగా గుర్తించారన్నారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పథకాల గురించి అవగాహన పెంచుకోవడానికి కూడా సమాచార హక్కు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, విద్యా అధికారులు,పోలీస్,ఎక్సైజ్ అధికారులు, మైనింగ్ అధికారులు,మెడికల్ సిబ్బంది, అంగన్వాడి ఉద్యోగులు,అన్ని శాఖల అధికారుల సమక్షంలో విద్యార్థులకు, యువకులకు సమాజంలో సమాచార హక్కు చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏ ఏ కార్యక్రమాలు ప్రజలకు అవసరం పడతాయని అవగాహన సదస్సును ఏర్పాటు చేయుటకు జాతీయ మరియు రాష్ట్ర కమిటీ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,ఆర్టీఐ రంగారెడ్డి జిల్లా సభ్యులు రామగళ్ళ శ్రీనివాస్,దొడ్డి రాజు యాదవ్,కాకి శేఖర్,ఉడుగుల మధు,తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ రేవంత్ రెడ్డి

**-ఖబడ్దార్ కాంగ్రెస్ గూండాల్లారా**
**-కూరెళ్ళ మణికుమార్ హరీష్ అన్న యువసేన**



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** రాజకీయ విమర్శలే తప్ప రాజకీయ దాడుల సంస్కృతి లేని తెలంగాణాలో నేడు సాక్షాత్ మా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి మీదకి రౌడీలను కాంగ్రెస్ కార్యకర్తల నెపంతో తీసుకొచ్చి కౌశిక్ రెడ్డి ఇంటిని రాళ్లతో ధ్వంసం చేయడమే కాక భౌతికదాడులకు పాల్పడటం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రివర్యులు కేటీఆర్, హరీశ్ రావు ఖండించి నిరసనకు పిలుపునివ్వగా అక్కడికి వచ్చిన ఎమ్మెల్యేలను,నాయకులను,కార్యకర్తలను అరెస్ట్ చేయడం నాటి సీమాంధ్ర నాయకుల పాలనను గుర్తుచేస్తుంది. దాడులను ఆపాల్సిన పోలీస్ లు రక్షణ కల్పించకపోవడం దాడికి వచ్చిన గూండాలకు మద్దతుగా ప్రేక్షకపాత్ర వహించడం అన్నీ గుర్తుపెట్టుకొని మళ్ళీ మా ప్రభుత్వం వచ్చాక వడ్డీతో సహ చెల్లిస్తాం. సీఎం పాలన చేతకాక పోలీస్ లతో ప్రశ్నించే నాయకుల మీద కేస్ లు పెట్టిస్తున్నాడు ఖబడ్దార్ రేవంత్ రెడ్డి తొందర్లోనే నీ సీఎం పదవిని నీ పార్టీని ప్రజలతో కలిసి బొందపెడతాం అని హరీష్ అన్న యువసేన నాయకులు కూరెళ్ళ మణికుమార్ అన్నారు.

# అర్ధరాత్రి అక్రమ అరెస్టులు





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ దామరచర్ల మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేసి వాడపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధం చేశారు. పాడి కౌశిక్ రెడ్డి పై కొందరు కాంగ్రెస్ గుండాలు, అరికపూడి గాంధీ ఎంఎల్ఏ వెళ్లి ఇంటిపై దాడి చేసిన నేపథ్యంలో, కౌశిక్ రెడ్డి ని పరామర్శించడానికి, సీపీ కి ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బి ఆర్ ఎస్ ఎం.ఎల్.ఏ ల బృందాన్ని అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది.ప్రజా ఉద్యమాన్ని అణచివేయడం, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నడిపే భయం మాత్రమే. ఈ అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు అడుగుతాం. రఫీ బి ఆర్ ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు దామరచర్ల

# కలప వాహనంలో గణనాధుని శోభాయాత్ర





**-సనాతన బ్రహ్మర్షి గణపతి సేవా సమితి బృందం**
**-అత్యంత భక్తిని చాటుకున్న చిన్నారులు**

**తరంగాలు ప్రతినిధి /కేసముద్రం:** కేసముద్రం విలేజ్ విశ్వబ్రాహ్మణ వీధిలో సనాతన బ్రహ్మర్షి గణపతి సేవా సమితి బృందం చిన్నారులు వినాయక చవితి పండగ పురస్కరించుకొని చవితి రోజు చిన్నారులు గణనాధునికి మండపం ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలకు పెద్దలను ఆహ్వానించి పూజా కార్యక్రమాలలో పాలుపంచుకునేలా ఐదవ రోజు సాత్విక్ శాస్త్రి పంతులు మహిళా భక్తులతో కుంకుమ పూజ ఘనంగా నిర్వహించి మహిళా భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందేలా పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు భక్తి పాటలతో చిన్నారి ఆటపాటలతో ఆ చిన్నారులు స్వచ్ఛమైన భక్తిని చాటుకున్నారు. వీరి భక్తిని చూసి ప్రతి ఒక తల్లిదండ్రులు పిల్లలకు భక్తి భావం పెంపొందించాలని ప్రశంసించారు. ఐదవ రోజు బాల గణనాధుడి నిమజ్జనం చేసేందుకు చిన్నారులు ప్రత్యేక కలప రథం వాహనం ఏర్పాటు చేసుకుని గణనాధుని రథానికి తాళ్లు అమర్చి లాగుతూ భక్తి పాటలతో చప్పట్లు తాళాలతో గణనాధుని నామ స్మరణలతో ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో ఎలాంటి మైక్ సెట్ లు వాడకుండా భక్తి పాటలు పాడుకుంటూ పిల్లలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాధుని శోభాయాత్రను నిర్వహించారు. ఈ ప్రత్యేక గణనాధుని కలప రథం వాహనం చూసిన వారందరూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సనాతన బ్రహ్మర్షి గణపతి సేవా సమితి బృందం, కందుకూరి తరుణ్, కందుకూరి మణిదీప్, కీర్తన, వైష్ణవి, రిక్కీ, సోమయ్య చారి, రమేష్, శ్రీనివాస్, రాజు చారి, శ్రీనివాస్ చారి, వీరభద్రం, పంతులు సాత్విక్ శాస్త్రి, దేవి, రమ, ఉమా, స్వప్న, విజయ, వనజ, ఉష, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో పోరాటం

**-ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న ఓ అభాగ్యురాలు**



**పినపాక/తరంగాలు** మణుగూరు మండలం పీవీ కాలనీలోని ఎన్టీఆర్ నగర్ కి చెందిన షేక్ నసీం వయసు 40 సంవత్సరాలు భర్త అక్బర్ వృత్తి ఆటో డ్రైవర్ తోపాటు టైలరింగ్ వృత్తి కూడా చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కూనవరం వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య నసీం 10 సంవత్సరాల నుంచి బోన్ క్యాన్సర్ తో బాధపడుతోంది చికిత్స కోసం తిరగని చోటు లేదు, హైదరాబాద్ నిమ్స్ లో కూడా వైద్య చికిత్స చేపించారు. ఆర్థికంగా అప్పుల పాలైన పరిస్థితి.నాలుగు సంవత్సరాల నుండి మంచానికే పరిమితం అయినది. పిల్లల చదువు ఆమె వైద్యానికి మందులకు పెద్ద ఎత్తున ఖర్చు అవుతోందని చివరికి ఇల్లు కూడా గడవని పరిస్థితిని ఎదుర్కొంటున్నామని తమ ఇబ్బందులను గుర్తించి మానవతవాదులు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం తమను ఆదుకోవాలని అక్బర్ అతని కుటుంబ సభ్యులు చేతులు జోడించి దాతలను వేడుకుంటున్నాడు అక్బర్ ఫోన్ నెంబర్ 9154244548 ఆర్థిక సహాయం చేయదలచుకున్న వారు ఈ ఫోన్ పే నెంబర్ కి 98484 42669 పే చేయగలరని మనవి.

# విద్యార్థులకు టై బెల్టుల బహుకరణ



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో చదువుతున్నటువంటి దాదాపు 285 మంది విద్యార్థులకు స్థానిక శివం బుక్ స్టాల్ యజమాని సుగన్ సింగ్ టై మరియు బెల్టులు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా సుగన్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదువుతున్నటువంటి పేద విద్యార్థులకు టైం మరియు బెల్టులను బహుకరించడం చాలా సంతోషాన్ని కలిగిస్తుందని. ప్రభుత్వ బడిలో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని దానిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.రాజు, మాట్లాడుతూ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ ,చౌరువతో సుగన్ సింగ్ ,టై మరియు బెల్టులు విద్యార్థులకు అందించడం చాలా సంతోషమని భవిష్యత్తులో ఇలాంటి దాతలు సహకారం ప్రభుత్వ పాఠశాలలకు ఎంతో అవసరమని పేర్కొని వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి శ్రీనివాస్, నరసింహారెడ్డి, కుమారస్వామి,కృష్ణవేణి,కే శ్రీనివాస్, సదయ్య,శ్రీవిద్య, నాగయ్య, నిజాం మియా,సత్యనారాయణ తదితరు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# పాము కాటుకు గురైన మహిళను పరామర్శించిన ఎంపీ బలరాం నాయక్



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కాట్రపల్లి గ్రామంలోని గత మూడు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరికొండ వెంకన్న , భార్య సిరికొండ పద్మ వ్యవసాయ కూలి పని నిమిత్తము పొలంలో కలుపు తీయడానికి వెళ్లగా ప్రమాదవశాస్తూ పాముకాటుకు గురి కాగా, వైద్యం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఐ సీ యూ లో ఉండగా, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఎంపీ పరామర్శిస్తూ పాము కాటుకు గురైన పద్మకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచిస్తూ ప్రజలు ఈ వర్షాకాల సీజన్లో ఎలాంటి వ్యాధుల బారిన, పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని ప్రజలు ప్రభుత్వ సేవలు వినియోగించుకోవాలని కోరుతూ చికిత్స పొందుతున్న సిరికొండ పద్మ,ను పరామర్శించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ పోరిక బలరాం నాయక్, టిపిసిసి సభ్యులు గుగులోతు దసురు నాయక్, కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,జిల్లా ఓబీసీ నాయకులు మేకల వీరన్న,నూ నావత్ రమేష్ నాయక్, సీనియర్ నాయకులు కదిరి సురేందర్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పరామర్శించారు.

# ఎస్ సి వర్గీకరణ తీర్పు పై పునరాలోచించాలి

**-డా"పసుల రాంమూర్తి**

**-జాతీయ ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన మాలమహానాడు ఆఫ్ ఇండియా బృందం**





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా"పసుల రాంమూర్తి ఆధ్వర్యంలో ఢిల్లీ లోని ఎస్సి ఎస్టీ కమిషన్‌ఎ చైర్మన్ కిషోర్ మాగ్వనా ను కలిసి ఎస్సి వర్గీకరణ పై పునరాలోచన చేయాలనీ వినతి పత్రం అందచేయడం జరిగింది. జాతీయ ఎస్సిఎస్టీ కమిషన్ చైర్మన్ కిషోర్ మాగ్వనా సానుకూలంగా స్పందించారు.జాతీయ అధ్యక్షులు డా"పసుల రాంమూర్తి మాట్లాడుతూ 341 ఆర్టికల్ ను సుప్రీం కోర్టు విస్మరించినది అని తెలిపారు. అనంతరం ఢిల్లీ లోని జాతీయ ఎస్సిఎస్టీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రాం చంద్రయ్య ను కలిసి ఎస్సి వర్గీకరణ పై పునరాలోచన చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.జాతీయ కమిషన్ మెంబర్ సానుకూలంగా స్పందించారు.వినతి పత్రం ఇచ్చిన వారి మాలమహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు జూపక సుధీర్ జాతీయ యువజన ప్రధాన కార్యదర్శి మగ్గిడి దీపక్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షులు అరె దేవకర్ణ రాష్ట్ర మహిళ కార్యదర్శి గంట బబిత తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో బీ.ఆర్.ఎస్ కార్యకర్తల్ని అణచలేరు

**-మండల పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :** నిర్బంధాలతో బీఆర్ఎస్ కార్యకర్తల్ని అణచలేరని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిమీద అరికపూడి గాంధీ చేసిన దాడికి నిరసనగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పిలుపు మేరకు చలో హైదరాబాద్ చేపట్టిన నేపద్యంలో ముఖ్యమంత్రి రేవంత్,కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి, కడారి శంకర్, బేతెల్లి రాజిరెడ్డి, చిర్ర చందర్ గౌడ్ అనుమల రాజయ్య లక్ష్మన్ లను జాఫర్ ఘడ్ పోలీసులు శుక్రవారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గొంతు నొక్కడం ముమ్మాటికీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని, ఉద్యమంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న మాకు ఇవేమీ కొత్త కాదు అని అన్నారు.ముందు రోజుల్లో ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీ ఆర్ ఎస్ పార్టీ పక్షాన నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు.

# బాల్యవివాహాలు,ఫోక్సో చట్టాలపై అవగాహన..

**-ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహణ...**



**తరంగాలు ప్రతినిధి / జాఫర్గడ్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ అధ్యక్షతన విద్యార్థిని, విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల లైబ్రేరియన్ ధనుంజయ మాట్లాడుతూ బాల్యవివాహాలపై మంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మన దేశంలో బాల్యవివాహాలను అరికట్టడం జరిగింది.కానీ బాల బాలికలపై లైంగిక వేధింపులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. అందుకు ప్రతి విద్యార్థిని విద్యార్థులు జాగ్రత్తగా ఉంటూ ఎవరైనా మీ పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా ఆత్మీయులకు కానీ తెలియజేసి వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకోవడానికి మనం ప్రయత్నించాలి,లేదంటే చిన్న చిన్న తప్పిదాలు పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉంటుందన్నారు.2012లో ఏర్పడిన చట్టం పైన కూడా అవగాహన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధిపతి రాజు,అధ్యాపకులు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరికి మాల మహానాడు ఉద్యమ జోహార్లు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, మాల మహానాడు సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల సంతాపం తెలియజేశారు. మాల మహానాడు వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో భాగంగా ప్రతి సంవత్సరం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాల్లో సీతారాం ఏచూరిని కలిసేవాళ్లమని రవి తెలిపారు. "ప్రజల మెజారిటీ ఎటు ఉంటే, అటు న్యాయం జరుగుతుందనేది కామ్రేడ్ సీతారాం ఏచూరి నమ్మకం. ఆయన మమ్మల్ని ఎప్పుడూ 'మీ పోరాటం మీరు కొనసాగించండి' అంటూ ఉత్సాహపరిచేవారు" అని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి మరణం సామాజిక సేవలో తాడిత, పీడిత ప్రజలకు తీరని లోటుగా మిగిలిందని రవి భావిస్తున్నారు. సీతారాం ఏచూరి ఎప్పటికీ తమకు స్ఫూర్తిగా నిలుస్తారని తెలిపారు. మాల మహానాడు మహిళా జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాక ప్రతాప్, మాల మహానాడు తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ నాగటి జోసెఫ్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కామ సంపత్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి సైతం సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ, ఉద్యమానికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ సంతాపం తెలిపారు. సీతారాం ఏచూరి ప్రత్యేకతలు: సీతారాం ఏచూరి సామాజిక సేవకుడు మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా పీడిత, శ్రమజీవి వర్గాలకు ఒక గొప్ప నాయకుడు. వర్గీకరణ, అణచివేతకు వ్యతిరేకంగా నిలబడి, ప్రజల కోసం అన్ని క్షేత్రాలలో పోరాడిన ఆయన, ఉద్యమానికి ప్రాణం పెట్టారు. దేశ రాజకీయ రంగంలో కమ్యూనిస్టు ఆలోచనలతో ముందుకు సాగి, ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం ఎల్లప్పుడూ కృషి చేశారు.మాల మహానాడు తరఫున ఆయనకు ఘనమైన జోహార్లు.

# మిర్యాలగూడ ఆర్ఐ, సిఐ తీరుపై ఏఐకేఎఫ్ నేతల నిరసన



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ రూరల్ రిజిస్ట్రార్ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) సత్యనారాయణ తప్పుడు రిపోర్టులు రాస్తున్నారని, అలాగే అక్రమ కేసులు పెట్టి రౌడీ షీటర్ ఓపెన్ చేస్తానని బెదిరిస్తున్న మిర్యాలగూడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి ఐ) పై సస్పెన్షన్ విధించాలని ఏఐకేఎఫ్(ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు.వస్కుల మట్టయ్య ఆధ్వర్యంలో ఏఐకేఎఫ్ నాయకులు మిర్యాలగూడ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వస్కుల మట్టయ్య మాట్లాడుతూ, "రైతులపై తప్పుడు కేసులు పెట్టడం, రౌడీ షీటర్ అని బెదిరించడం కఠిన చర్యలకు కిందికి వస్తుంది. ఇలాంటి అధికారులపై తక్షణమే సస్పెన్షన్ విధించాలని ప్రభుత్వం వెంటనే స్పందించాలి" అని పేర్కొన్నారు.ఏఐకేఎఫ్ నేతలు కూడా ఈ నిరసనలో పాల్గొని, "రైతులకు అన్యాయం చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అంటూ తమ మద్దతు ప్రకటించారు.

# అబ్బిడి లక్ష్మారెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట :** బసవతారక కాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి తండ్రి అబ్బిడి లక్ష్మారెడ్డి ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.ఎమ్మెల్యే తో పాటు టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి ఉన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ 6వ వార్డులో శివాజీ యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుంకుమ పూజ చేశారు. అనంతరం వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు సుమారు 1200 మందికి మహా అన్నప్రసాద వితరణ చేశారు. పేద వర్గాలకు ఉచిత విద్యను అందిస్తూ... ఇతర సామాజిక సేవలు అందిస్తున్న... ఈ వినాయక చవితి వేడుకల్లో భాగంగా శివాజీ యువసేన 9వ వార్షికోత్సవ చవితి వేడుకల్లో సాధినేని స్రవంతి శ్రీనివాసరావు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువసేన సభ్యులు కావలి వెంకన్న, పులిపలుపుల శ్రీనివాస్, బత్తిని సైదులు, సత్యనారాయణ, భూతరాజు హరీష్, నిఖిల్, రాజేష్, ఉదయ్, కళ్యాణ్, అశోక్, అఖిల్ ఉన్నారు.

# వాసవి కాలనీ లో సహస్రనామ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ వాసవి కాలనీ గాంధీ బొమ్మ వద్ద జరుగుతున్న వరసిద్ధి వినాయక నవరాత్రి అష్టాదశ వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏడవ రోజు పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంలో ప్రత్యేకంగా ఎర్రని పుష్పాలతో సహస్రనామ పూజ నిర్వహించారు. కాలనీ పెద్దలు కర్నాటి లక్ష్మీనారాయణ, బూరుగు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాల్వాయి సురేష్, వనపర్తి శ్రీనివాస్, మోదుగు శ్రవణ్ కుమార్, విజయ్ కుమార్, బురుగు ఆంజనేయులు, సాతూనూరు నగేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాల్వాయి సురేష్ మాట్లాడుతూ, "ఈ వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు మా కాలనీలోని ప్రజల ఐక్యతకు, సాంస్కృతిక ఆరాధనకు నిదర్శనం," అని తెలిపారు. ఇక ఉత్సవాల్లో ప్రతి రోజు ప్రత్యేక హోమాలు, పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, భక్తులు విస్తృతంగా పాల్గొంటున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు భారీ సంఖ్యలో హాజరై వినాయకుని కృపకు పాత్రులయ్యారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :** మండలంలోని తిమ్మంపేటకు చెందిన మంద యాదగిరి (45) అనే వ్యక్తి కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్యాభర్తల మధ్య గొడవల నేపథ్యంలో యాదగిరి జీవితంపై విరక్తి చెంది ఈనెల 11న గ్రామ శివారులోని తన పొలం వద్ద పురుగుల మందు తాగి పడిపోయాడు. కుటుంబసభ్యులు అతడిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ యాదగిరి గురువారం రాత్రి మృతి చెందినట్లు జఫర్ గడ్ ఎస్సై బానోత్ రామ్ చరణ్ నాయక్ తెలిపారు. మృతుడి భార్య కోమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

**-తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా డిమాండ్**



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శు క్రవారం జిల్లా కేంద్రంలో రహదారి బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు మరియు అనారోగ్యం బారిన పడుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వారా మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జి.శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు జి.సత్యనారాయణ,పి రమేష్ పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# కార్యకర్తలందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటా





-స్థానిక సంస్థల్లో విజయం సాధించేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేయాలి...
-రాజకీయంగా సేవ చేసేందుకే అమెరికా నుండి వచ్చా..
-ప్రజలు గుణపాఠం చెప్పిన తీరుమారని ఎర్రబెల్లి..
-కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



**తరంగాలు ప్రతినిధి /పాలకుర్తి:**
కొత్త,పాత అనే తేడా లేకుండా కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల రెడ్డి గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ వీరమనేని యాకాంతారావు, పాలకుర్తి మాజీ ఎంపీటీసీ ఎడవల్లి పురుషోత్తం, శాతాపురం మాజీ ఉపసర్పంచ్ మారుజోడు సంతోష్, ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ కన్వీనర్, పాలకుర్తి దేవస్థానం మాజీ డైరెక్టర్ గూడూరు గ్రామానికి చెందిన చిక్కుడు రాములు, వల్మీడీ గ్రామానికి చెందిన ఉద్యమకారుడు చెరుకు ప్రభాకర్, దేవరుప్పుల మండలం కోలుకొండ తాజా మాజీ సర్పంచ్ కుర్నాల రవి తో పాటు మండలంలోని పాలకుర్తి, శాతాపురం,గూడూరు, వల్మిడి, నర్సింగాపురం గ్రామాలకు చెందిన సుమారు 500 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు గుణపాఠం చెప్పిన తీరు మారలేదని విమర్శించారు. ఓటమిని అంగీకరించకుండానే కుట్రలు చేస్తున్నాడని, కాంగ్రెస్ పార్టీలో చేరే బిఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకుంటున్నాడని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలతో మాజీ మంత్రిని పాలకుర్తి నియోజకవర్గం నుండి శాశ్వతంగా పర్వతగిరికి పంపించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు సేవ చేసేందుకే అమెరికా నుండి పాలకుర్తి కి వచ్చామని, దోచుకోవడానికి, దాచుకోవడానికి రాలేదని స్పష్టం చేశారు. 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయించి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భయభ్రాంతులకు గురి చేశాడని విమర్శించారు. అక్రమ కేసులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏనాడు భయపడలేదని, ధైర్యంతో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సైనికుల వలె ముందుకు సాగారని అన్నారు. పాత కొత్త అనే తారతమ్యం లేకుండా కార్యకర్తలందరూ కాంగ్రెస్ గొడుగు కింద పని చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేల ప్రకారమే కార్యకర్తలందరికీ ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అన్నారు. కార్యకర్తలందరూ ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పిసిసి మాజీ సభ్యులు నిరంజన్ రెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, తొర్రూరు సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, దేవరపుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్, నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర చైర్మన్ చక్రాల రఘు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, జిల్లా నాయకులు వంగాల మల్లారెడ్డి, అనుముల మల్లారెడ్డి, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, మనమ్మ, ఐలేష్, హరీష్, భాస్కర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరికి జోహార్లు అర్పించిన సిపిఎం నల్గొండ జిల్లా నేతలు...

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్యంతో ఢిల్లీలోని ఎయిమ్స్ హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి వంటి ప్రముఖ నేతలు ఆయన నివాసంలో అజ్ఞాత సమాధి పైన పుష్పగుచ్ఛాలు ఉంచి జోహార్లు అర్పించారు.వారు సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆపన్న హస్తాన్ని అందించారు. "సీతారాం ఏచూరి మరణం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి మాత్రమే కాకుండా, సరళీకరణ మరియు మతన్మాద విధానాల వల్ల బాధపడుతున్న భారత ప్రజానీకానికి తీరని





లోటు. కష్టజీవులు, కార్మికులు, కర్షకులు, మధ్యతరగతి ప్రజలు మరియు మైనార్టీల సమస్యలపై ఆయన పోరాటం ఒక దీశాలి," అని బి వెంకట్ అన్నారు.సిపిఎం నేతలు సీతారాం ఏచూరి తో గడిపిన వ్యక్తిగత అనుభవాలను కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. "సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం యావత్ సిపిఎం పార్టీ కృషి చేస్తుందని, వారి మరణం మాకు దిగ్భ్రాంతి కలిగించిందని," వారు తెలిపారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ, నల్గొండ జిల్లా కమిటీలు కూడా తమ సంతాపాన్ని తెలియజేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించాయి.

## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ

-తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్

**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన గిద్దె బాలమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు గత వారం రోజుల క్రితం మృతి చెందాగా నిరుపేద దళిత కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాజామాజీ సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని శుక్రవారం నాడు మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కోట భాస్కర్, గిద్దె అఖిల్,దొనకొండ రాజు, దొన కొండ శివ,గుజ్జుక రాంచంద్రం, పాల బాలకృష్ణ గౌడ్ , మరియు మృతుని కుటుంబ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ విద్యార్థులు



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గఢ్:**
మండల కేంద్రంలోని టీజి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ జఫర్గఢ్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి పిఈటిఎన్ అనిత ఆధ్వర్యంలో విద్యార్థులు క్రీడారంగంలో అద్భుత విజయాలు సాధించారు. టీ మేఘన రెండవ సంవత్సరం బైపిసి 100 మీటర్ల, 200 మీటర్ల పరుగు పందెంలో ఎంపికయ్యారు ఎన్ కళ్యాణి మొదటి సంవత్సరం ఎంపీసీ, బి సన స్టాఫ్ బాల్ లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ విద్యార్థులు 19,20 తేదీలలో హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతున్నారు.విద్యార్థుల విజయాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు క్రీడా ప్రస్థానానికి మరింత విజయాలు సాధించాలని కోరారు.

## గణపతి నవరాత్రి ఉత్సవం లో భాగంగా అన్నదాన కార్యక్రమం





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
వరంగల్ తూర్పు శివనగర్ 35 డివిజన్ మైసయ్య నగర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దిడ్డి నాగరాజు,టి పి సి సి సెక్రెటరీ కొత్తపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు కాగితోజు సోమయ్య,కొత్తూరు రాజు.దాతలు ఓర్సు ఎల్లయ్య,ఓర్సు సాంబయ్య,ఓర్సు నాగరాజు, ఓర్సు గణేష్,ఓర్సు మహేష్ తదితరులు కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుంకుమార్చన పూజలో పాల్గొన్న కౌన్సిలర్ పడిగెల రేణుక



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో అరుంధతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏడవ రోజు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక పాల్గొని మహిళలతో సామూహికంగా కుంకుమార్చన పూజలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక మాట్లాడుతూ గణేష్ విగ్రహ ప్రతిష్టాపన చేసి 7వ రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా మహిళలతో సామూహిక కుంకుమార్చన పూజ నిర్వహించడం ఎంతో సంతోషకరమని మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మ అమ్మవారిని కుంకుమ పసుపు రూపంలో అమ్మవారిని తీర్చిదిద్దుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మహిళలంతా దీర్ఘకాలంగా సుమంగళిగా ఉండాలని మరియు పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. అరుంధతి యూత్ అసోసియేషన్ ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలలో విద్యార్థి విద్యార్థులకు యువకులకు మహిళలకు అనేక సాంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తూ భావితరాలకు మన పద్ధతులు సాంప్రదాయాలు తెలిసే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. గణేశుని నిమజ్జన శోభాయాత్ర యూత్ సభ్యులందరూ శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో భజనలతో నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెన్నెల పూజిత దివ్య లావణ్య అంజలి మమత చిట్టి పరమేశ్వరి లక్ష్మి భవాని శ్రావణి తదితరులు పాల్గొనడం జరిగింది.

# భారతదేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయింది

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం షీల్డ్ టెండర్ల నిర్వహణ

**-భువనగిరి డివిజన్ పర్య వేక్షకురాలు శ్రీమతి లక్ష్మీ సమక్షంలో**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వివిధ వస్తువుల సప్లై మరియు వివిధ పనుల నిమిత్తం షీల్డ్ టెండర్లు శుక్రవారం లక్ష్మీ భువనగిరి డివిజన్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సల్వాద్రి మోహన్ బాబు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది తదితరుల సమక్షంలో నిర్వహించడం జరిగినది.

## శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఘనంగా గణపతికి పూజలు





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా అత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రజల ఆరాధ్య దైవం శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా పూజలు అందుకుంటున్న గణనాధుడు, పాల్గొన్న భక్తులు.

## అక్షయ ధరణి చిట్ ఫండ్ డైరెక్టర్ రంజన్ రెడ్డి అరెస్ట్

**-అదుపులోకి తీసుకున్న సుబేదారి పోలీసుల**



**తరంగాలు /వరంగల్ క్రైమ్:**

హనుమకొండ జిల్లా పరిధిలోని అక్షయ ధరణి చిట్ ఫండ్ కంపెనీ డైరెక్టర్ రంజన్ రెడ్డిని శుక్రవారం సుబేదారి పోలీసులు అరెస్టు చేసి,అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండకు చెందిన పచ్చిక రంజన్ రెడ్డి అనే వ్యక్తి అక్షయ ధరణి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పెట్టుకున్నారు. అందులో 25 లేదా 50 మంది చొప్పున చిట్టి సభ్యులను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి,వారి వద్ద నుండి ఏజెంట్ల ద్వారా చిట్టి డబ్బులు వసూలు చేస్తుంటారు. తన కంపెనీలో చిట్టి వేయండి, ఒక సంవత్సరంలో ఇంట్రెస్ట్ తో సహా ఎక్కువ డబ్బులు ఇస్తామని మాయ మాటలు చెప్పగా, ఆ మాటలను నమ్మి 2018 సంవత్సరంలో ఆ చిట్ ఫండ్ కి బక్కి దిగంబర రావు అను వ్యక్తి 10 లక్షలు, 15 లక్షల రూపాయలు అతని భార్య బక్కి మంజుల పేరున 25 లక్షల రూపాయలు చిట్టి వేసి, నెలవారీగా డబ్బులు చెల్లించారు. దాంతో మొత్తం 50 లక్షల రూపాయలు కాగా 20 లక్షల రూపాయలు ఇచ్చి, మిగతా 30 లక్షల రూపాయలు మా చిట్ ఫండ్ నందు డిపాజిట్ చేయండి. మీకు 18 శాతం ఇంట్రెస్ట్ తో ప్రతి నెల వాయిదాల రూపంలో చెల్లిస్తానని, ఇలా లేనిపోని ఆశలు కల్పించి, అతడు చెప్పిన మాయమాటలను నమ్మి బక్కి దిగంబర రావు, అతని భార్య మంజుల పేరు మీద 30,00,000 రూపాయలను డిపాజిట్ చేశారు. ఫిర్యాదు ద్వారా తెలిపిన ప్రకారం 32,92,500 ఇవ్వాల్సి ఉండగా, సంస్థ యజమాని రంజన్ రెడ్డి కేవలం 16,70,625 రూపాయలు మాత్రమే చెల్లించారు. మిగతా 16,21,875 రూపాయలు ఇవ్వకుండా, భక్కి దిగంబర రావు, అతని భార్య మంజులను మోసం చేశారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చేసిన ఫిర్యాదు మేరకు సుబేదారి ఎస్సై శ్రీకాంత్ పచ్చిక నిరంజన్ రెడ్డి పై కేసు నమోదు చేసి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.





**-సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం కృషి చేద్దాం**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ అనారోగ్యంతో మరణించిన సీతారాం ఏచూరి మరణం దేశానికి దేశ ప్రజలకు తీరనిలోటని ఒక గొప్ప మేధావిని భారతదేశం కోల్పోయిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోకారంతుర్కపల్లి,వర్కట్పల్లి గ్రామాల్లో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి వేరువేరుగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజయ్య,స్వామి లు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజా సమస్యలపై పోరాడే ఒక పోరాట నాయకున్ని అదేవిధంగా భారత దేశ సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితుల్ని అర్థం చేసుకొని ప్రజల పక్షాన నిలిచి పాలకవర్గాల మెడలు వంచే ఒక గొప్ప మేధావిని దేశం కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. దేశంలో ఇటీవల జరిగిన భారత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మోడీ నియంతృత్వ విధానాలను ప్రజా వ్యతిరేక పద్ధతులను వెనక్కు కొట్టే విధంగా చెల్లాచెదురుగా ఉన్న రాజకీయ పార్టీలను ఐక్యం చేసి ఇండియా కూటమినిరూపొందించడంలో కీలక పాత్ర పోషించిన ప్రజాస్వామిక వాది ఏచూరిని కోల్పోవడం దేశానికిప్రమాదకరమని అన్నారు 2006 సంవత్సరం యూపీఏ 1 ప్రభుత్వఏర్పాటులో కీలక పాత్ర పోషించి సమాచార హక్కు చట్టం విద్య హక్కు చట్టం అటవీ హక్కుల చట్టాల సాధన కోసం రూపకల్పన చేసిన గొప్ప నాయకుడని ఆయన లేని లోటు సిపిఎం పార్టీకే కాకుండా భారత దేశ ప్రజాస్వామిక వాదులకు కమ్యూనిస్టు పార్టీలకు తీరని నష్టమని ఆయన ఆశయ మార్గాన్ని ముందుకు తీసుకుపోయేందుకు సిపిఎం శ్రేణులు మరింత ముందుకు సాగాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,మెరుగు వెంకటేశం, సిపిఎం శాఖ కార్యదర్శులు కవిడే సురేష్,వెల్మకన్నె బాలరాజు,మెట్టు రవీందర్ రెడ్డి నాయకులు సిర్పంగి శ్రీరాములు,పలుసం స్వామి,సల్ల ఐలయ్య, పబ్బునారాయణ,నారీ రామస్వామి, గూడూరు బుచ్చిరెడ్డి, రాధారపు మల్లేశం, తుమ్మల సంజీవరెడ్డి, నర్సిరెడ్డి,చేగురి నరసింహ,నారి జంగయ్య,ముంత స్వామి,తుమ్మల వెంకట్ రెడ్డి,చేర్క వెంకటేశం,దేశపాక రవి,మాడ్గుల వెంకటేశం,ఆకుల మరయ్య,దేశపాక బాబు,రొండి మల్లేశం,పబ్బు యాదయ్య,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తరంగాలు/ నర్సంపేటఆర్సీ :**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదర్శ యూత్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జాతీయ మహానంది అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య పాల్గొనడం జరిగింది. తనంతరం గణపతి దేవుని విగ్రహం ముందు ఆదర్శ యూత్ సంఘం వారిచే టేకోమా పూల మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఇంట్లో ఒక పూల మొక్కను ఒక పండ్ల మొక్కను నాటి కాపాడితే అవి అన్నీ తానై అండగా అందర్నీ రక్షిస్థాయి అని వివరించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల అనిల్,మౌనిక,జక్క భాగ్యలక్ష్మి,లాక మంజుల, సట్ల మానస లాక భాగ్య,సారగాని స్రవంతి,కొల్లూరి శ్రీలత, సారగాని రాధిక, సరోజన,బోడ పార్వతి,పూదరి కొమరమ్మ,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తిని కాపాడిన పోలీస్ లు



**తరంగాలు/సంగెం**

శాంతి భద్రతలను కాపాడడంతో పాటు అత్యవసర పరిస్థితిలో వేగంగా స్పందించి ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తిని కాపాడి శభాష్ అనిపించుకున్న పోలీసులు ఏదో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకోబోతున్న ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన సంఘటన వివరాల్లోకి వెళ్తే వరంగల్ జిల్లాలోని ఏను మాముల మార్కెట్ దగ్గర్లోని ఎమ్మెస్ కాలనీకి చెందిన బండి రాజు వారి భార్య రజిత, వృత్తి తాపీ మేస్త్రి, చింతలపల్లి రైల్వే ట్రాక్ వద్ద ఉన్నారని వారి యొక్క బంధువులు డయల్ 100కు కాల్ చేయగా సకాలంలో స్పందించిన కానిస్టేబుల్స్ సురేష్, కుమారస్వామి వారిని రక్షించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వారిని అప్పగించడం జరిగింది. సంగెం మండలం100 డయల్ సురేష్, కుమారస్వామి కానిస్టేబుల్స్ తొందరగా స్పందించి ప్రాణపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన పోలీస్ కానిస్టేబుల్ సమయస్ఫూర్తికి జనాల అభినందనలు అందుకున్నారు.

## అన్నదాన కార్యక్రమంలో నవ ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తరంగాలు/ నర్సంపేటఆర్సీ :**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదర్శ యూత్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జాతీయ మహానంది అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య పాల్గొనడం జరిగింది. తనంతరం గణపతి దేవుని విగ్రహం ముందు ఆదర్శ యూత్ సంఘం వారిచే టేకోమా పూల మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఇంట్లో ఒక పూల మొక్కను ఒక పండ్ల మొక్కను నాటి కాపాడితే అవి అన్నీ తానై అండగా అందర్నీ రక్షిస్థాయి అని వివరించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల అనిల్,మౌనిక,జక్క భాగ్యలక్ష్మి,లాక మంజుల, సట్ల మానస లాక భాగ్య,సారగాని స్రవంతి,కొల్లూరి శ్రీలత, సారగాని రాధిక, సరోజన,బోడ పార్వతి,పూదరి కొమరమ్మ,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## హిందీ దినోత్సవం వేడుకల్లో పులిగిల్ల విద్యార్థుల ప్రతిభ






**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ, రామన్నపేట మండలాల కాంప్లెక్స్ పరిధిలో ఎస్ వి జెడ్ పి హెచ్ ఎస్ వలిగొండలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ భాస్కర్ అధ్యక్షతన జరిగిన హిందీ దినోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులిగిల్ల విద్యార్థులు అంజన్ కుమార్ 10 వ తరగతి వ్యాసరచన పోటీలో ప్రథమ నవదీప్,9 వ తరగతి ఉపన్యాస పోటీలోప్రథమ,జగదీష్ 7 వ తరగతి చిత్రలేఖన మరియు పాటల పోటీలో ప్రథమ బహుమతులు,మరియు జశ్వంత్ 8వ తరగతి టి ఎల్ ఎం.ప్రత్యేక బహుమతి గెలుపొందారు.వారికి జిల్లా అధికారులైన ఏ ఎం ఓ శ్రీనివాస్,రంగరాజన్, కాంప్లెక్స్ ప్రధానఉపాధ్యాయులు భాస్కర్ బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించినారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు భాస్కర్ సార్ కి ప్రత్యేకకృతజ్ఞతలు. పులిగిల్ల పాఠశాలకు మంచిపేరు తీసుకవస్తున్న ప్రధానోపాధ్యాయురాలు మాధవికి, ఉపాద్యాయ బృందానికి,విద్యార్థులకు చేయూత ఫౌండేషన్ చెర్మన్ వాకిటి రాంరెడ్డి అభినందనలు తెలిపారు.

# మహిళల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం





### -ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

**తరంగాలు/భద్రాది ప్రతినిధి/**

షీ టీమ్స్,యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రారంభించారు.పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మారిన జిల్లా షీ టీమ్స్ (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) విభాగాలు మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టీజీ డబ్ల్యూ ఎస్ డబ్ల్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.కొత్తగూడెం పట్టణంలోని పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చిన షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టీ యు కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రారంభించారు.మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,బ్లాక్మెయిలింగ్ మరియు ఇతర ఇబ్బందులు ఎదుర్కునే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి కి పిలిచి వారి తల్లీదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.బాలికలకు,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ను సంప్రదించాలని తెలియజేసారు.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో,రైల్వేస్టేషన్,బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధించడం జరుగుతుందని అన్నారు.మానవ అక్రమ రవాణాను నివారించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం.మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టిచాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం, బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా జిల్లాలో ఏ హెచ్ టి యు పని చేస్తుందని తెలిపారు.ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.మఫ్టీ దుస్తులలో సంచారిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏ హెచ్ టి యు మరియు షీ టీం సిబ్బంది తిరుగుతుంటారని తెలిపారు.ఈ సంవత్సర కాలంలో షీ టీం, ఏ హెచ్ టి యు బృందాలు కలిసి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 47కు పైగా కేసులు,47 పెట్టీ కేసులు ,92 అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్ మరియు 1టౌన్ సీఐ కరుణాకర్,2టౌన్ సీఐ రమేష్, సైబర్ క్రైమ్స్ సీఐ జితేందర్,ఆర్ఐలు సుధాకర్, రవి,లాల్ బాబు, కృష్ణారావు షీ టీమ్స్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఆర్ఎస్సై రమాదేవి మరియు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్భంధాలు..అరెస్ట్లపై ఆగ్రహం

### -బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి




**తరంగాలు/సంగెం**

ప్రజా పాలన ముసుగులో రేవంత్ నియంత పాలన చేస్తున్నారు.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అలాగే మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పై మరియు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై నాయకులపై పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని సంగెం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి అన్నారు..బీఆర్ఎస్ నేతలంటే ముఖ్యమంత్రి వెన్నులో ఎందుకంత వణుకు..! దాడి చేసిన కాంగ్రెస్ గూండాలను వదిలి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం సిగ్గుచేటని సీఎం కనుసన్నల్లో సాగుతున్న ఈ అక్రమ విధానాలను తెలంగాణ సమాజం గమనిస్తోందని. నిర్భందాలు అరెస్టులు ఆంక్షలు బిఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని అరెస్టులకు బెదిరేది లేదని అధికారం ఎవరికీ శాశ్వతం కాదని అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని అన్నారు..సంగెం పోలీసు స్టేషన్లో అరెస్ట్ చేసిన వారిలో పరకాల నియోజకవర్గ జాగృతి అద్యక్షుడు మునుకుంట్ల చంద్రశేఖర్, సంగెం మాజీ సర్పంచ్ గుండేటి బాబు,ఉప సర్పంచ్ కక్కెర్ల శరత్ బాబు,మండల నాయకులు మెట్టుపెల్లి కొమురయ్య,కత్తి రమేష్, వేల్పుల ఆంజనేయులు,సంగెం మండల యూత్ అద్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి,ఎలుగూర్ రంగంపేట ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సుమన్ తదితరులు ఉన్నారు.

## దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర ను జయప్రదం చేయండి .

### -ఉద్యమకారుల ఫారం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు




**తరంగాలు/ఖమ్మం టౌన్/**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు ఖమ్మం నగరంలో జరిగిన సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫారం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫారం ఆధ్వర్యంలో తెలంగాణలో అన్ని జిల్లాల చైతన్య యాత్రలో భాగంగా హైదరాబాద్ ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో విజయవంతంగా ముగించుకొని దక్షిణ తెలంగాణ చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 15 , 16 తేదీలలో జరుగుతుందని అన్నారు . దీనిలో భాగంగా 15వ తారీకు మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు . ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , పెన్షన్ 25 వేల రూపాయలు , ఉద్యమకారుల గుర్తింపు కార్డు లు జారీ చేయడంతో పాటు ఉద్యమకాల సంక్షేమ బోర్డు కు పదివేల కోట్లు బడ్జెట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు . దీనితోపాటు ఈనెల 27వ తేదీన సికింద్రాబాద్ హరి హర కళ భవనంలో ఉద్యమకారులందరికీ సన్మానం మరియు గుర్తింపు కార్డులను జారీ చేయడం జరుగుతుందని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని ఈ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి , రాష్ట్ర నాయకురాలు రాచమల్ల ఉమా యాదవ్ , పగడాల నరేందర్ , లింగన్న బోయిన సతీష్ , భూక్య రాంబాబు నాయక్ , పేల్లూరు విజయ్ కుమార్ , భట్టు రాజేంద్ర నాయక్ , కామని అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## ఖమ్మం పాకబండ బజార్ బేడ,బుడగ జంగాల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక పూజలు

### -సామూహిక కుంకుమ పూజలో పెద్ద సంఖ్యలో మహిళలు హాజరు

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**



ఖమ్మం నగరంలోని పాకబండ బజార్ బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో గణేష్ మండపాల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. 21వ డివిజన్ 22వ డివిజన్ 24వ డివిజన్ మొత్తం కలిపి సామూహిక కుంకుమ పూజలో పాల్గొనడం జరిగింది. శనివారం అన్నదాన కార్యక్రమం దాదాపుగా 2000 నుంచి 3000 మందికి ఏర్పాటు చేయడం జరిగింది.14వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నాము. బేడ బుడగ జంగాల కమిటీ పాకబండ బజార్ ఖమ్మం.

# రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకై నియమించిన కమిటీని ఉపసంహరించుకోవాలి

**-కమిటి లో మాల మంత్రి ఎందుకు లేడు**
**-మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగింది**
**-న్యాయమూర్తి తో కమిషన్ వేయాలి**
**-తెలంగాణ లో మాదిగల కంటే మాల, మాల ఉప కులాల జనాభా ఎక్కువ.**
**-మాల మహానాడు జాతీయ అద్యక్షుడు తాళ్ళపల్లి రవి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ: ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే ఉప సంహరించుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్ళపల్లి రవి,మాల మహానాడు జాతీయ మహిళ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్గీకరణ అమలు కోసం మంత్రుల కమిటీ ఏర్పాటు చేయడాన్ని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తోంది. ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటి వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని సమితి భావిస్తోంది. ఇది ఏకపక్షంగా ఉన్న ఈ మంత్రుల కమిటితో తెలంగాణ లో మాల, మాల ఉప కులాలకు ఏమాత్రం న్యాయం జరగదు. ఏ ఒక్క మాల మంత్రి లేకుండా కమిటిని ఎలా నియస్తారని ప్రశ్నిస్తున్నాము. మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగింది. మంత్రుల కమిటీలో మాల మంత్రి ఎందుకు లేరని ప్రశ్నిస్తున్నాము. ఏకంగా మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగితే. ఇక ఈ కమిటీ మాల సమాజానికి ఎలా న్యాయం చేస్తుంది. అసలు మాల మంత్రి భాగస్వామ్యం లేని ఈ కమిటిని మేము స్వాగతించడం లేదు. ఒక రెడ్డి, ఒక మాదిగ, ఒక ఎస్టీ, ఒక బిసి, ఒక బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు ఉన్నారు కాని మాల సామాజిక వర్గం నుంచి మంత్రి కమిటీలో ఎందుకు లేరని ప్రశ్నిస్తున్నాము. ఇది మాలలకు జరిగిన అన్యాయం కాదా కాబట్టి ఈ మంత్రుల కమిటీని స్వాగతించే ప్రసక్తే లేదు. వర్గీకరణ కోసం ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెట్టి, దగ్గరుండి కథ నడిపించిన దామోదర్ రాజనర్సింహ కమిటీలో ఉండగా మాలలకు ఎలా న్యాయం జరుగుతుంది. అసలు ప్రభుత్వం ఏకపక్షంగా వర్గీకరణ అమలు చేయాలనుకున్నప్పుడు మంత్రుల కమిటీ ఎందుకు ఇదంతా మాలలను, మాల ఉప కులాలను మోసం చేయడానికే అని స్పష్టంగా కనిపిస్తుంది. కాబట్టి ఈ కమిటి స్థానంలో న్యాయమూర్తి తో కమిషన్ వేయాలని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ లో మాదిగల జనాభా కంటే మాల , మాల ఉప కులాల జనాభా ఎక్కువగా ఉంది. కాబట్టి ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటితో మాలలకు అన్యాయం జరుగుతుంది. కాబట్టి ఈ మంత్రుల కమిటీని రద్దు చేసి సిట్టింగ్ న్యాయమూర్తి నేత్రుత్వంలో కమిషన్ వేయాలని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల జనాభా లెక్కలు సేకరించాలి. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ సోషల్ మీడియా కన్వీనర్ జోసెఫ్, సూర్యాపేట అద్యక్షురాలు శోభ డివిజన్ అధ్యక్షుడు యేకులు సురేష్, డివిజన్ కార్యదర్శి మేడ సైదులు, అడ్వకేట్ నూనె సురేష్, మాల మహానాడు నాయకులు పెరుమళ్ళ వినోద్, చలిసిముల పర్వతాలు, భుతం పెద్ద చిన్న సైదులు,మేకల వెంకన్న, ఎర్ర వివేకానంద ,రెడ్డిమళ్ళ రాంబాబు, రెడ్డిమళ్ళ యాదగిరి, మాదరి విజయ్ రెడ్డిమళ్ళ లక్ష్మి పార్వతి, ఎర్ర అశ్విని పంబలి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ చైర్మన్ కు అభినందనలు తెలిపిన బిసి నేత లింగంగౌడ్

**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**



బీసీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన గోపిశెట్టి నిరంజన్ ను మరియు బిసి కమిషన్ సభ్యులుగా నియమితులైన తిరుమలగిరి సురేందర్ ను కలిసి అభినందనలు తెలియజేసినట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సంధర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన బిసి కమిషన్ త్వరితగతిన బిసి కులగణనకు రూట్ మ్యాప్ ప్రకటించాలని అన్నారు. హైకోర్టు కూడా బిసి కులగణన మూడు నెలలలోపు చేయాలని చెప్పిందని గుర్తు చేశారు. కులగణన చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజ్వేషన్లను కల్పించినతర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులను కోరినట్లు జజుల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంబీసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు.

## పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్ లో అన్నదానం

**-కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

గణపతి నవరాత్రుల ఉత్సవం భాగంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కుటుంబాలు వినాయక విగ్రహం ప్రతిష్ఠించిన చోటా ఈరోజు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులతో పాటు పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన పోలీస్ కమిషనర్ సునీల్ దత్,పోలీస్ అధికారులు విద్యార్థులకు, పోలీస్ సిబ్బందికి బోజనాలు వడ్డించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని సీపీ అకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కామరాజు, శ్రీశైలం, నాగేశ్వరరావు, సాంబశివరావు, నాగుల్ మీరా, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## జాగృతి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు






**-ముఖ్య అతిథిగా హాజరైన ఎం జీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి**

**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ వేడుకలను స్థానిక ఏ.ఆర్ . గార్డెన్స్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంజి యూనివర్సిటీ రిజిస్టార్ ప్రొఫెసర్ ఆల్వాల్ రవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు తదితర రంగాలలో కూడా ముందంజలో ఉండాలని సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ అనే భూతంతో వేధింపులకు గురి చేయకుండా సోదర భావంతో మెలుగుతూ పై చదువుల నిమిత్తం సూచనలు సలహాలు ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్టార్ ప్రొఫెసర్ అల్వాల రవి మాట్లాడుతూ విద్యార్థులు విద్యను డిగ్రీతోనే కాకుండా ఉన్నత స్థాయి చదువులను చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రతి సంవత్సరం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించే క్రీడలు మరియు జాతీయస్థాయి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో జాగృతి విద్యార్థులు ఎంపిక అవుతున్నట్లు తెలియజేస్తూ, చదువుకున్న కళాశాలకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు , మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఆటపాటలు, మిమిక్రీ,నాటికలు, సాంప్ర దాయక వేషధారణ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో కళాశాల కరెస్పాండెంట్ సింగన బోయిన మల్లేశం, కళాశాల చైర్మన్ బాలకృష్ణ రెడ్డి , కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ మణిపాల్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ నవీన్, అధ్యాపకులు శ్రీధర్, బాలేశ్వర్, ఎల్మారెడ్డి, వెంకటరమణ బసవరాజు, సుధా కిషోరి,వేణు రెడ్డి, వెంకటేష్,ఉపేందర్ రెడ్డి, సాయిరాం, జ్యోతి, శ్రావణి, శ్రీష శైలేష్,శంకర్, అన్వర్, మహేష్ నవీన్,రాజు,సోనీ, బాలరాజు ఇస్తారి శివ,ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు డైరెక్టర్లను గెలిపించుకొని సత్తా చాటిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**-ఓట్లు వేసి గెలిపించిన పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**

ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం మధర్ డైరీ నార్మల్ పాలక వర్గం ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచిన ఆరుగురు అభ్యర్థులు భారీ మెజార్టీతో డైరెక్టర్లుగా గెలిచారు. ఈ సందర్భంగా హయత్ నగర్ మదర్ డైరీ వద్ద,ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, ఆలేరు నియోజకవర్గల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పాల ఉత్పత్తిదారుల చైర్మన్ల సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచిన అభ్యర్థుల్లో గెలిచిన ఆరుగురు డైరెక్టర్లు. గుడిపాటి మధుసూదన్ రెడ్డి, కల్లేపల్లి శ్రీశైలం, పుప్పాల నర్సింహులు, బత్తుల నరేందర్ రెడ్డి,రుద్రాల నరసింహారెడ్డి, మండలి జంగయ్య, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ - రంగారెడ్డి మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగురు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన ఆరుగురు డైరెక్టర్లకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఎన్నికలకు సహకరించిన ఉమ్మడి నల్లగొండ మంత్రులకు, ఎమ్మెల్యేలకు,ఎంపీలకు, ఎమ్మెల్సిలకు, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు,మండల,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు, తదితరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## భాజపా జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**-ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి**




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శు క్రవారంభారతీయ జనతా పార్టీ జిల్లా సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం ని వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో జిల్లా సభ్యత్వ నమోదు ప్రముక్ రాచకొండ కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి మరియు జిల్లా సభ్యత్వ ప్రభరి చాడ శ్రీనివాసరెడ్డి పాల్గొని భారతీయ జనతా పార్టీ లో సభ్యత్వానీ అధికంగా పెంచాలని గతంలో కంటే ఈ సారి ఎక్కువ సభ్యత్వం నమోదు చేయాలని అన్నీ వర్గాల ప్రజలకు సభ్యత్వాన్ని ఇచ్చి వారినిభాగస్వాములుగా చేయాలని నరేంద్రమోడీదేశంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటు ముందుకు సాగాలంటే దేశ ప్రజల మద్దతు కావాలి అని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ దాసరి మల్లేశం,పొత్తంశెట్టి రవీందర్,ఏలే చంద్రశేఖర్,సిఎన్ రెడ్డి, వట్టిపల్లి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శులు చందా మహేందర్, ఊట్కూరు అశోక్ గౌడ్, జిల్లా సహ ప్రముఖులు రంగారెడ్డి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ మండల సభ్యత్వ ప్రముక్ రేగూరి అమరేందర్, కీర్తి వెంకటేశం, మందుల లక్ష్మీ,రాష్ట్ర, జిల్లా,మండల పదాధికారులు వివిధ మోర్చాల అధ్యక్షులు పదాధికారులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## చివరి వరకు ప్రతీ రైతుకు నీరు అందాలి

**-ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్**



**తరంగాలు/ మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ అనారోగ్యంతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విశ్రాంతి తీసుకుంటున్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ కి వజీరాబాద్ మేజర్ చివరి ప్రాంతంలోని రైతులకు నీరు సరిగా అందడంలేదని ఫిర్యాదు చేయడంతో ... వెంటనే స్పందించిన ఎమ్మెల్యే -బిఎల్ఆర్ ఇరిగేషన్ అధికారులను పిలిపించి.. వజీరాబాద్ మేజర్ చివరన ఉన్న ప్రతీ రైతుకు సాగు నీరు అందే విధంగా నీటి మట్టాన్ని పెంచాలని అదేశాలు ఇవ్వడం జరిగింది.. అలాగే పైన ఉన్న ప్రతీ లాక్ దగ్గర ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## గోకారం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో యోగ శిబిరం

**-ఏలే జ్యోతి చంద్రశేఖర్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో**
**-ఆచార్య రమేష్ గురూజీ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు గురువులకు పాదపూజ**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆచార్య రమేష్ గురూజీ ఆధ్వర్యంలో ఏలే జ్యోతి చంద్రశేఖర్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో రాధారపు మల్లేశం పర్యవేక్షణలో యోగ శిబిరంను నిర్వహించారు. మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్య దేవోభవ అనే నానుడి సూక్తి తో తల్లిదండ్రులకు గురువులకు పాదాభిషేకం చేసి అనంతరం పాదపూజ చేసి తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి తల్లిదండ్రులచే ఆశీర్వాదం పొందడం ఆచార్య రమేష్ గురూజీ ఎంతో అద్భుతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఏలే జ్యోతి చంద్రశేఖర ప్రజ్వలతో యోగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు గురువులు పాల్గొని ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులు అభిషేకం చేసి పాదాభివందనం చేసి తల్లి దండ్రులచే ఆశీర్వాదం పొందారు. అదేవిధంగా గురువులకు విద్యార్థి విద్యార్థులు పాదాభిషేకం చేసి గురువులచే ఆశీర్వాదం పొందే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఏల జ్యోతి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు సహకారంతో నిర్వహించడం గోకారం గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని గ్రామ మాజీ సర్పంచ్ తుర్కపల్లి మాధవి సురేందర్ ఏలే జ్యోతి చంద్రశేఖర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాజీ మండల అధ్యక్షుడు నూతి రమేష్ రాజు మాట్లాడుతూ మన గ్రామ బిడ్డ ఏలే జ్యోతి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం మన గ్రామానికి ఎంతో సంతోషకరమైన విషయం అదేవిధంగా యోగా పై విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించినందుకు యోగా గురూజీ రమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా పాలన దినోత్సవ ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించాలి


-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా..
-ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించనున్న జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** ప్రజా పాలన దినోత్సవ ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 17 మంగళవారం ప్రజా పాలన దినోత్సవం వేడుకలకు జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జెండా ఆవిష్కరించనున్నారు. ఈ సందర్బంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిసిపి రవీందర్, ఆర్డిఓ కృష్ణవేణి డి ఆర్ డి ఓ కౌసల్య దేవి జడ్పీ సీఈఓ రామిరెడ్డి తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సెప్టెంబర్ 17 మంగళవారం ప్రజా పాలన దినోత్సవం నిర్వహించుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కార్యాలయాలలో జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం వారి స్టాఫ్ తో ఓ సిటీ లోని ఐడిఓసిలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో సీటింగ్, స్టేజ్ ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విధ్యా శాఖ ఆద్వర్యంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిధిఇంచార్జీ మంత్రి రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్న కార్యక్రమానికి భారీ బందోబస్తు ఏర్పాటు, స్టేజి అలంకరణ, నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి విచ్చేసే ఆహ్వానితులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు బొడ్రాయి బజార్ లో ఘనంగా అన్నదానం

-ప్రారంభించిన కూసుమంచి పొంగులేటి క్యాంప్ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,పాలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్,



**తరంగాలు /పాలేరు ఆర్సి:-** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలోని బొడ్రాయి బజార్ లో వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పాలేరు నియోజకవర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ బీంరెడ్డి శ్రీనివాసరెడ్డి అతిథులుగా హాజరై ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొడ్రాయి బజార్ గణేష్ ఉత్సవ కమిటీ బాద్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గణపతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభి మాట్లాడారు. జీళ్ళచెరువు ప్రజలందరిని వినాయకుడు చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండే విధంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య,మొక్క ఉపేందర్, ఇంటూరి పుల్లయ్య, పంజాల రాజేష్, ఐతగాని రంగయ్య, అంబాల లింగయ్య, ఐతగాని కాశీలు రంగయ్య, కత్తి శ్యామ్, గోపి సింహాద్రి, బెజవాడ శ్రీకాంత్, గ్రామస్థులు అంబాల అంజయ్య, కొండం వెంకన్న, వెంకటనారాయణ, వీరబాబు, సైదులు, నాగుల్ మీరా,వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** కాంగ్రెస్ పార్టీ నేతలు భయానక వాతావరణం సృష్టిస్తూ తెలంగాణ రాష్ట్రములో గుండాగిరితో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేయడాన్ని నిరశిస్తూ,పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ. బీఆర్ఎస్ పార్టీ చలో హైదరాబాద్ పిలుపునివ్వడంతో నెక్కొండ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, మాజీ వార్డు సభ్యులు తోట సాంబయ్య, బండారి రమేష్, బోనాల హరీష్, బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు బొడ్డుపెల్లి రాజు, సోషల్ మీడియా ఇంచార్జి మహ్మద్ ఖలీల్, యూత్ నాయకులు వద్దూరి సంపత్, ఈదునూరి శ్రీనాథ్ లను ఎస్.ఐ మహేందర్ ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

-డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :** ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం పైడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తుని గృహాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి తగు ఆరోగ్యపర మైన సూచనలు చేశారు. వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సహకారంతో చేపడుతున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్ మరియు పైరిత్రం స్ప్రే పనులను పరిశీలించారు. స్థానిక శివాలయం దగ్గర ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం కాలానుగుణంగా సంభవించే వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్నందున వైద్య సిబ్బంది వీధుల పట్ల నిర్లక్ష్యం చెయకుండా ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే చేపట్టి వ్యాధిగ్రస్తుల నుండి రక్తా నమూనాలను సేకరించి మందులు పంపిణీ చేయాలని కోరారు. ప్రజలు కూడా జ్వరం రాగానే స్థానికంగా ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించి చికిత్స పొందాలని కోరారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని, నిల్వ ఉన్న ఆహారాన్ని తీసుకోకుండా తాజాగా చేసుకున్న వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహార పదార్థాలను భుజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. జి.మోహన్ సింగ్, డా.మౌనిక, ఇన్చార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, హెచ్ఈఓ ఖాసీం, హెల్త్ సూపర్వైజర్లు ఖలీమ్, శ్రీనివాస్, సదానందం, వైద్య సిబ్బంది సాగర్, షఫీ,యశోద,రాధిక, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
-వరద ప్రభావిత గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
-సీసీ చార్జీలు, పన్నుల వసూలు అంశాలపై రివ్యూ నిర్వహణ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** పంచాయతీ విధులను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ అధికారులతో పంచాయతీ విధుల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితా రూపకల్పనపై వచ్చిన అభ్యంతరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శుల బదిలీ,రిలీవింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేసుకుని,ప్రతి గ్రామంలో నూతన పంచాయతీ కార్యదర్శి విధులలో చేరి పోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ 17న నిర్వహించే ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలు, మండలాల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుదలకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. వరద ప్రభావిత గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో తొలగించాలని,నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరా నాణ్యతను పరిశీలించాలని, దోమలు రాకుండా ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణ పట్ల మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు సకాలంలో అందేలా ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సీసీ చార్జీలు, ఇంటి పన్ను, ప్రాపర్టీ టాక్స్ మొదలగు పనుల వసూళ్లు, ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపులు మొదలగు అంశాలను మండల స్థాయిలో ప్రత్యేకంగా సమీక్షించుకోవాలని ఆమె తెలిపారు. గ్రామ పంచాయతీలలో లేఔట్, భవన నిర్మాణ అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేసేలా చూడాలని, గ్రామాలలో నిర్మించిన స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్ వినియోగించేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సి.ఈ.ఓ. బి. నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** గత 30 రోజులుగా యూత్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జరుగుతున్న తరుణంలో వెజెళ్ళ సాయి ప్యానల్ పై ఓ హోటల్ దొంగ ఓట్ల వేయిస్తుందని ఆరోపిస్తూ మరో ప్యానల్ చెందిన యూత్ కాంగ్రెస్ నేతలు వైరా రోడ్ కోణార్క్ హోటల్ ఎదురుగా నిరసన చేపట్టారు. సెప్టెంబర్ 14 న చివరి ప్రచారానికి చివరి రోజు కావడంతో వైరా రోడ్ కోణార్క్ హోటల్ లో దొంగ ఓట్లు వేపిస్తున్నారని సమాచారం తో సాయి, మహేష్ ప్యానల్ వ్యతిరేక వర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల హోటల్ ఎదుట నిరసన చేపట్టారు. యూత్ ఓటర్లను ప్రలోభాలు పెడుతూ ఆంధ్ర నుండి వచ్చిన కొద్దీ మంది నేతలు లోకల్ నాయకులతో కలిసి గెలిపే లక్ష్యంగా యూత్ నీ డబ్బు, మద్యం తో ప్రలోభాలు చేస్తున్నారనీ ఆరోపించారు.



వెజెల్లా సాయి అనే వ్యక్తీ... రాహుల్ గాంధీ ఇచ్చిన డైరెక్షన్ కు విరుద్ధంగా ఎన్నికల ప్రచారం చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో యూత్ నాయకులను పెంచాలని జరుగుతున్నా అంతర్గత ఎన్నికలో విద్యార్థుల అడ్రస్ లు తెప్పించి దొంగా ఓట్లు వేపిస్తూ డబ్బుతో గెలవాలనీ చూడడం అప్రజాస్వామిక చర్య అన్నారు. వెజల్ల సాయి, మహేష్ ప్యానల్ ను తక్షణమే అనర్హత వేటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఆందోళన చేపట్టిన యూత్ కాంగ్రెస్ పక్కనుండి ఓ ప్రయివేట్ కార్యక్రమానికి వెళ్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని వాహనాన్ని అడ్డుకున్నారు. వేజెల్లా సాయి ప్యానల్ నకిలీ ఓట్లు వేపిస్తున్నారనీ ఆమె దృష్టి కి తీసుకెళ్ళారు హోటల్ లో ఉన్న సి సి రికార్డ్ లు , వివిధ కళాశాలకు వెళ్లి ఓట్లు వేపించిన ఆధారాలతో సహా కాంగ్రెస్ ఎలక్షన్ కమిషనర్ ఫిర్యాదు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నవాజ్,సయ్యద్ ఆసిఫ్ అలీ,సురేష్,సమీర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## బీ ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి పై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడికి నిరసనగా మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే హరీష్ రావు నిరసన కార్యక్రమాల పిలుపు మేరకు హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ 29,11, డివిజన్




పరిధిలోని నాయకులను ముందస్తు అరెస్టు చేసి మట్టేవాడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్టేట్ మైనార్టీ లీడర్ ఎండి షఫీ,29వ డివిజన్ ప్రెసిడెంట్ కొడకండ్ల సదంత్,కోఆర్డినేటర్ తాళ్లపల్లి రమేష్ గౌడ్,11వ డివిజన్ యూత్ అధ్యక్షులు నక్క వివేక్,24వ డివిజన్ ఇంచార్జ్ సీతారాం నాయక్,కిరణ్,జావిద్, విక్రాంత్,తదితర నాయకులు కార్యకర్తలు అరెస్టు చేశారు..

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా..**
**-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే లతో కలిసి నిమజ్జన ప్రాంతాల పరిశీలన..**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే లతో కలిసి వరంగల్ నగరంలోని నిమజ్జన ప్రాంతాలైన చిన్న వడ్డేపల్లి చెరువు,కట్టమల్లన్న చెరువు, ఉర్సు చెరువు, కోట చెరువు, బెస్తం చెరువు ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16న నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బ్యారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, క్రేన్లు, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని జిడబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. జిడబ్ల్యూ ఎంసీ, నీటిపారుదల,విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండేలా సంసిద్ధం గా ఉండాలని అన్నారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



కార్పొరేటర్ కావేటి కవిత, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి సలిమా,ఆర్డీఓ కృష్ణవేణి, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ, నీటిపారుదల, విద్యుత్తు, పోలీసు , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

**- భక్తులకు భోజనం వడ్డించిన ఎస్సై ప్రవీణ్ కుమార్, డాక్టర్ భరత్...**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మండల పరిధిలో ప్రతిష్టాపన చేసిన గణపతి విగ్రహాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలంలోని ఇల్లంద గ్రామంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద ఒక్కరోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని, శ్రీ విఙ్ఞేశ్వర స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్, డాక్టర్ భరత్ ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా వివేకానంద ఆటోనగర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద నిత్య అన్నదాన కార్యక్రమంలో కొనసాగిస్తున్నారు. ఆటోనగర్ కమిటీ వారు ఏర్పాటుచేసిన విగ్రహం వద్ద నిత్య అన్నదాన కార్యక్రమం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం గణపతి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేసిన రోజు నుంచి నవరాత్రి వరకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం వారి ప్రత్యేకతగా మారింది. ఈ కార్యక్రమాలకి వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులు హాజరై, భక్తులకు భోజనం వడ్డించి,స్వామి వారి కృపకు పాత్రులైనారు.



## ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల భవనాన్ని ప్రారంభించిన..

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి...**



**తరంగాలు/తొర్రురు:**
తొర్రురు పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల భవనాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వార్డు కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, సీనియర్ నాయకులు పెద్దగాని సోమన్న, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, సంబంధిత అధికారులు, వైద్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**-వరంగల్ జిల్లాకు 3 కోట్ల రూపాయలు కేటాయింపు**
**-భారీ వర్షాల వల్ల కలిగిన నష్ట వివరాలను సమర్పించండి:**
**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టాలకు సంబంధించిన వివరాలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సంబంధిత శాఖల అధికారులతో భారీ వర్షాల వలన కలిగిన నష్టం అంచనాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాకు రూ. 3 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. వర్షాల వల్ల కలిగిన నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులను వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు జరిగిన నష్టం వివరాలు,చేయాల్సిన పనులకు ఎన్ని నిధులు అవసరమో తగిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కోరారు. నష్టం జరిగిన ప్రాంతాలలో త్వరగా పనులను ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి జితేందర్ రెడ్డి, టిజి ఈడబ్లు ఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి సారంగం, కలెక్టరేట్ పర్యవేక్షకులు చంద్ర శేఖర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలి

**-వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య...**





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు,ప్రజలకు సహకరించి, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని వర్ధన్నపేట ఎసిపి నరసయ్య అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై అధికారులతో కలిసి ఊర చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను వర్ధన్నపేట ఎసిపి నరసయ్య పరిశీలించారు. నిమజ్జనం జరిగే స్థలంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వెంకటరమణ, గ్రామ కార్యదర్శి రామారావు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ను కలిసిన కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్

**-నోటు పుస్తకాలు పెన్నులు బహుకరణ**



**తరంగాలు/ మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటి ని మిర్యాలగూడ మున్సిపాలిటీ 35 వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ శుక్రవారం సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నోటు పుస్తకాలు పెన్నులు సమర్పించారు. అనంతరం మిర్యాలగూడ మున్సిపాలిటీ 35 వ వార్డు గాంధీనగర్ కాలుష్య కోరలలో చిక్కుకొని ప్రజలు అనేక రకాల జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు. చుట్టూ రైస్ మిల్లు ఉండడంతో దుమ్ము,ధూళి,పొగ రైస్ మిల్లుల నుండి వచ్చే వ్యర్థాల వలన ప్రజలు డెంగు, టైఫాయిడ్, మలేరియా, క్యాన్సర్ లాంటి వ్యాధులతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దానికి సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడపూరి శ్రీనివాస్,మంద శీను, మంద సైదులు, కాశయ్య, పొదిల సత్యనారాయణ,కోల సైదులు,నాగరాజు, శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వెయిటేజ్ మార్కులు 30 పై ప్రభుత్వం వెంటనే క్లారిటీ ఇవ్వాలి

**ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం 1271 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు నోటిఫికేషన్ వేసిందని నోటిఫికేషన్లో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెయిటేజుపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. ప్రభుత్వం నోటిఫికేషన్ వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా చెప్పిన విధంగా నోటిఫికేషన్లో చాలా అవకతవకలు ఉన్నాయని,గత 24 సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్ లో పనిచేస్తున్న ఉద్యోగులము చాలా నష్టపోతామని ఆయన వాపోయారు. గత ప్రభుత్వం ఏ.ఎన్.ఎం.లకు సంబంధించిన నోటిఫికేషన్ లో వెయిటేజ్ మార్కులు 30 మార్కులు ఇవ్వగా దానికి సమాన క్యాడర్ అయిన ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఫార్మసిస్ట్ లకు నోటిఫికేషన్ లో మాత్రం 20 మార్కులు వేయడం సబబు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నోటిఫికేషన్లు పరిశీలించి ఏ ఎన్ ఎం లకు ఇచ్చిన 30 వెయిటేజ్ ల్యాబ్ టెక్నీషియన్లకు మరియు ఫార్మసిస్టులకు ఇవ్వాలని రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. లేదంటే నోటిఫికేషన్ పై కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.